


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 351 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 21 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :351 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 21 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది

- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ

- మిగతా 2లో

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి..

### మన మధ్య బలమైన సహకారం అవసరం

- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్
- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన
- నీట్ రద్దు, డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని కేంద్రానికి డిమాండ్
- నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి




- మిగతా 2లో



## ప్రతిపక్షాలు గెలవవు.. అధికార పక్షాలే ఓడిపోతాయి..

### యువత తిరుగుబాటుపై ప్రకాశ్ రాజ్ కామెంట్స్!

పెన్ పవర్ డెస్క్:దేశ రాజకీయాల్లో యువతే కొత్త శక్తిగా మారుతోందని విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేరళలోని త్రిస్సూర్ లో ఏర్పాటు చేసిన డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. చీజుజు శ్నపత్రం లీకేజీపై యువత చేపట్టిన ఆందోళనలను

- మిగతా 2లో

## సోనియా గాంధీ ఆత్మకథ.. రాహుల్ భావోద్వేగ పోస్ట్



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జీవిత ప్రయాణంపై 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట రాసిన 544 పేజీల ఆత్మకథ నవంబరు 10న పాఠకుల ముందుకు రానుంది. తన మాతృమూర్తి జీవిత కథ పుస్తక రూపంలో రానున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ

- మిగతా 2లో



## ట్రంప్‌ది 'ఆర్థిక ఉగ్రవాదం'.. ఓటమి తప్పదు

పెన్ పవర్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ దేశంపై ఆర్థిక యుద్ధం ప్రకటించడాన్ని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. భారీగా అప్పులు, విపరీతంగా పెరుగుతున్న వడ్డీ ఖర్చుల వంటి స్వీయ సంక్షోభాల నుంచి దృష్టి మళ్లించే చర్యగా దీనిని పేర్కొంది. విఫలమైన విధానాలను కొనసాగించడం వల్ల మున్ముందు కూడా ఓటమిని, ఇరాన్ ప్రజల శత్రుత్వాన్ని మూటగట్టుకోవడం తప్ప ఏమీ సాధించలేరని తెలిపింది. అమెరికా 'ఆర్థిక ఉగ్రవాదం'..

- మిగతా 2లో

## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ..

## డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

## చంద్రబాబుకు జగన్ సవాల్



- లోకేశ్‌ను కాపాడేందుకే గ్రూప్-1పై తప్పుడు ప్రచారమన్న జగన్
- గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల, ప్రిలిమ్స్ టీడీపీ హయాంలోనే జరిగాయని వెల్లడి
- హైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ
- హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరగలేదని, సిట్ దర్యాప్తుపై విమర్శలు

- మిగతా 2లో

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

**నిజం మా వెంటనే.. న్యాయం కోసం పోరాడుతాం!**

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షల్లో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు.




## మూడు రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్..

### సీఎం చంద్రబాబు కీలక ప్రతిపాదన

- అమరావతి, బెంగళూరు, చెన్నైలను కుప్పం మీదుగా అనుసంధానం
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- విభజన సమస్యలను త్వరగా తేల్చాలని కేంద్రానికి విజ్ఞప్తి
- దక్షిణ మండల మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక సూచనలు

పెన్ పవర్ డెస్క్:దక్షిణ భారతదేశంలోని మూడు కీలక రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులను కలుపుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. మూడు రాష్ట్రాల రాజధానులు, ప్రధాన పారిశ్రామిక కేంద్రాలైన అమరావతి, బెంగళూరు, చెన్నైలను అనుసంధానించే ఈ హై-స్పీడ్ రైలు ప్రాజెక్టును చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా తన నియోజకవర్గమైన కుప్పం మీదుగా ఈ కారిడార్ వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. గురువారం మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన దక్షిణ మండల మండలి సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మూడు నగరాలు ఇప్పటికే పారిశ్రామికంగా, సాంకేతికంగా గణనీయమైన అభివృద్ధి సాధించాయని, వాటి మధ్య హై-స్పీడ్ రైలు మార్గం ఏర్పాటు చేస్తే రవాణా వ్యవస్థ బలోపేతమై ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని

- మిగతా 2లో



## కొండా సుస్మిత వ్యాఖ్యలు బాధాకరం.. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు

### పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

పెన్ పవర్ డెస్క్:మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. పార్టీలో ఎవరికి వారే అభ్యర్థులం అంటే కుదరదని అన్నారు. నిజామాబాద్ లో

- మిగతా 2లో

## జగన్ ఏపీపీఎస్సీ, డీఎస్సీ ఒకటే అనుకుంటున్నారు



పెన్ పవర్ డెస్క్: వైకాపా అధ్యక్షుడు జగన్ ఏపీపీఎస్సీ, డీఎస్సీ రెండూ ఒకటే అని అనుకుంటున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై 'ఎక్స్' వేదికగా లోకేశ్ పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ పరీక్షలు నిర్వహిస్తుందో..

- మిగతా 2లో



## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

### హాజరైన సీఎంలు చంద్రబాబు, విజయ్ ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పెన్ పవర్ డెస్క్: కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో తమిళనాడులోని మామల్లపురం (మహాబలిపురం)లో దక్షిణ మండలి (సదరన్ కౌన్సిల్) సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశానికి ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్, కర్ణాటక

- మిగతా 2లో

## శాసనమండలిలో మంత్రి లోకేశ ప్రవేశపెట్టిన 5 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

- శాసనమండలిలో 5 కీలక బిల్లులు ప్రవేశపెట్టిన మంత్రి లోకేశ్
- విద్యా, గ్రంథాలయ, నైపుణ్య రంగాలకు సంబంధించిన బిల్లులు
- ఆమోదం పొందిన వాటిలో ప్రైవేటు స్కిల్ వర్సిటీల బిల్లు కూడా ఉంది



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 5 ముఖ్యమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, మండలి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్యా, గ్రంథాలయ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో సంస్కరణల లక్ష్యంగా ప్రభుత్వం ఈ బిల్లులను రూపొందించింది.నేడు జరిగిన శాసనమండలి సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ బిల్లులను సభ ముందు ఉంచారు. మండలి ఆమోదించిన బిల్లులలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల సవరణ బిల్లు-2026,

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

## వణుకు పుట్టిస్తున్న వైద్య ఖర్చులు

ఊహించని వైద్య ఖర్చులు తమకు ఒత్తిడిని కలిగిస్తున్నాయని 94 శాతం మంది భావిస్తున్నారని తాజా అధ్యయనంలో తేలింది. భారత్‌లో ఉద్యోగ భద్రత, ప్రపంచ అస్థిరత, జువీ×ల కంటే కూడా పెరుగుతున్న మెడికల్ ఖర్చులే ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నాయని టాటా ఏఐజీకి చెందిన 'ది కార్పొరేట్ హెల్త్ ప్రొటెక్షన్ పల్స్ 2026' అధ్యయనంలో వెల్లడైంది. ఉద్యోగం కోల్పోతే దాదాపు ప్రతి 10 మందిలో ఏడుగురు 6 నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే ఆర్థికంగా నెట్టుకురాగలరు.ప్రొటెక్షన్ గ్యాప్ -- పని చేసే సంస్థ ఇచ్చే బీమాతో పాటు అదనపు ఆరోగ్య బీమా ఉండటం ముఖ్యమని 84 శాతం మంది భావిస్తున్నారు, అయినప్పటికీ దాదాపు సగం మంది ఉద్యోగులు పనిచేసే సంస్థ అందించే గ్రూప్ మెడికల్ కవర్ (జీఎంసీ) కాకుండా వ్యక్తిగత ఆరోగ్య బీమాను కలిగి లేరు. అవగాహన లోపం, తర్వాత కొనుగోలు చేద్దాంలే అనే అలవాటు వ్యక్తిగత ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడానికి ప్రధాన అడ్డంకులుగా నిలుస్తున్నాయి. భారత శ్రామిక శక్తిపై ఆరోగ్య సంరక్షణ మోపుతున్న పెరుగుతున్న ఆర్థిక భారాన్ని కూడా ఈ అధ్యయనం తెలిపింది. ఊహించని వైద్య ఖర్చులు తమకు ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని ఇందులో పాల్గొన్న దాదాపు 94 శాతం మంది (రెస్పాండెంట్లు) తెలిపారు. ఉద్యోగం కోల్పోవడం లేదా కెరీర్ ఆగిపోవడం కంటే పెద్ద ఆందోళనగా మారింది. ఉద్యోగం లేకుండా ఒక ఏడాది కంటే ఎక్కువ రోజులు తాము ఆర్థికంగా నెట్టుకురాగలమని కేవలం 12% మంది మాత్రమే భావిస్తున్నారు. ఉద్యోగం కోల్పోయినప్పుడు దాదాపు ప్రతి 10 మందిలో ఏడుగురు కేవలం ఆరు నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే ఆర్థికంగా నిలదొక్కుకోగలమని చెప్పారు. దీర్ఘకాలం ఆదాయాన్ని కోల్పోవడాన్ని తట్టుకునేందుకు చాలా మంది కార్పొరేట్ ఉద్యోగులు సిద్ధంగా లేరని ఈ ఫలితాలు వెల్లడించాయి.కుటుంబానికి ఆరోగ్య బీమా, ఆసుపత్రి ఖర్చులు, జీవనశైలి వ్యాధులు, మానసిక ఆరోగ్యం, అత్యవసర పరిస్థితుల కోసం పొదుపు లేకపోవడం వంటివి కార్పొరేట్ భారత్‌లో ప్రధాన 5 ఆరోగ్య సంబంధిత ఆందోళనకర అంశాలుగా నిలిచాయి. ఉద్యోగం మారే సమయంలో ఆదాయం కోల్పోవడం, జువీ×లను మించి వైద్య ఖర్చులే అతిపెద్ద ఆర్థిక ఆందోళన అని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. రెస్పాండెంట్లలో ఉద్యోగం మారే సమయంలో అంతరాయం లేని ఆరోగ్య బీమా కవరేజ్ ముఖ్యం అని 88 శాతం మంది భావిస్తున్నప్పటికీ, మెడికల్ కవరేజీ కొనసాగింపును అందించే సొల్యూషన్స్ కేవలం 40% మందికే తెలుసు. అంటే ఉద్యోగ మార్పు ఈ కీలక దశలో బీమా గురించి అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. "కార్పొరేట్ ఉద్యోగులు పని చేసే సంస్థ అందించే ఆరోగ్య బీమాను ఎలా చూస్తున్నారనేది అర్థం చేసుకోవడం. సన్నద్ధతలో ఇప్పటికీ ఉన్న లోటుపాట్లను గుర్తించడం ఈ అధ్యయనం ఉద్దేశ్యం. ఉద్యోగుల శ్రేయస్సుకు గ్రూప్ మెడికల్ కవర్ ముఖ్యమే అయినప్పటికీ, వైద్య అత్యవసర పరిస్థితి లేదా ఉద్యోగ మార్పు సమయంలో తమ కవరేజ్ ఏ మేరకు ఉంటుందో.. అది సరిపోతుందో లేదో చాలా మందికి క్లారిటీ లేదు. వైద్య ఖర్చులు పెరుగుతున్న కొద్దీ, అవగాహన, ఆర్థిక సన్నద్ధత మరింత ముఖ్యం. ఈ విశ్లేషణలు, ఉద్యోగులు తమ ఆరోగ్య రక్షణ అవసరాలపై సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి. ఆర్థికంగా నిలకడైన శ్రామిక శక్తిని నిర్మించడానికి యజమానులు, బీమా సంస్థలు, విధానకర్తల మధ్య మెరుగైన సహకారాన్ని పెంపొందిస్తాయని ఆశిస్తున్నట్లు" టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ రీటైల్ - హెల్త్ అండర్‌రైటింగ్ హెడ్ డాక్టర్ సంతోష్ పురి తెలిపారు.ఉద్యోగం చేసే సంస్థ అందించే గ్రూప్ మెడికల్ కవర్ (జీఎంసీ)ని నిశితంగా పరిశీలిస్తే కొన్ని విషయాలు బయటపడతాయి. కంపెనీ అందించే జీఎంసీతో పాటు అదనపు ఆరోగ్య కవరేజ్ కలిగి ఉండాలని 84% మంది నమ్ముతున్నప్పటికీ, యజమాని అందించే కవర్ కాకుండా దాదాపు సగం మంది (45 శాతం) ఎలాంటి అదనపు హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి లేరు. అదనపు ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడానికి అవగాహన లోపం, తర్వాత పాలసీ తీసుకుందామనే వైఖరి ప్రధాన అడ్డంకిగా ఉన్నట్లు వెల్లడైంది. ముఖ్యంగా 28-34 సంవత్సరాల వయస్సు గలవారిలో ఇది ఎక్కువగా ఉంది.ఈ అధ్యయనం ద్వారా ఉద్యోగులు తమ గ్రూప్ మెడికల్ కవరేజ్ (జీఎంసీ) పట్ల సంతృప్తిగా ఉన్నప్పటికీ, ఆ కవరేజ్ ఎంతవరకు సరిపోతుందనే దానిపై వారికి నమ్మకం లేదు. అత్యవసర ఆసుపత్రి చేరిక సమయంలో యజమాని అందించే జీఎంసీ ఒక్కటే సరిపోదని దాదాపు 75 శాతం మంది అంగీకరించారు. కంపెనీ అందించే ఆరోగ్య బీమా పరిధి, పరిమితులపై ఉద్యోగుల అవగాహనలో లోపాలను ఈ సర్వే వెలుగులోకి తెచ్చింది. యజమాని అందించే జీఎంసీ అన్ని ఫీచర్లు, ప్రయోజనాల గురించి తమకు పూర్తిగా తెలుసునని కేవలం 41 శాతం మంది ఉద్యోగులు చెప్పారు. ముంబై, హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, పుణే, కోల్‌కతా నగరాల్లో 28-55 సంవత్సరాల వయస్సు గల 748 మందికి పైగా కార్పొరేట్ ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొని తమ అభిప్రాయాలు షేర్ చేసుకున్నారు. అదనపు హెల్త్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడానికి కుటుంబ రక్షణే బలమైన ప్రేరణగా నిలుస్తోంది. టాప్-అప్ ప్లాన్‌ను పరిశీలిస్తున్నప్పుడు తాము చూసే అత్యంత ముఖ్యమైన ఫీచర్లుగా ఎక్కువ బీమా మొత్తం, కుటుంబ సభ్యులకు కవరేజ్, ఉద్యోగం మారే సమయంలో కవరేజ్ కొనసాగింపు ఉండాలని కోరుకుంటున్నట్లు రెస్పాండెంట్లు పేర్కొన్నారు.

## కొండా సుస్మిత వ్యాఖ్యలు బాధాకరం.. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు

- మొదటి పేజి తరువాయి

2026 ఆగస్టు 20న మాట్లాడిన ఆయన..కొండా సుస్మిత వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. పార్టీలైన్ దాటి ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవని హెచ్చరించారు పీసీసీ చీఫ్. సీనియర్ నేత చిన్నారెడ్డి, కొండా సుస్మిత వ్యాఖ్యలు బాధాకరమని.. వారి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. వివరణ ఇచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీలో అభ్యర్థులను ఎవరు ప్రకటించినా చెల్లదని.. ఎవరికి వారు తామే అభ్యర్థులం అంటూ ప్రకటనలు చేయవద్దని హెచ్చరించారు. పార్టీ లో పాతవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీలో బీసీలు, మైనార్టీలకు తగిన గుర్తింపు లభిస్తోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీల నుంచి కొందరు నేతలు రావడంతో కాంగ్రెస్ మరింత బలపడిందన్నారు.

**22 ఏ వల్ల భూదందా, అన్యాక్రాంతానికి అవకాశం ఉండదు:**

22 ఏ పై బి.ఆర్.ఎస్. అనవసర రాద్ధాంతం చేస్తోంది
కింది స్థాయిలో జరిగిన తప్పిదం మా దృష్టికి వచ్చింది
లోపాలను సరిదిద్దాలని అధికారులను సీఎం ఆదేశించారు
తప్పిదం జరిగిందని సాక్ష్యాత్తు మంత్రి ప్రకటించి సరిదిద్దారు.
22 ఏ వల్ల భూదందా, భూముల అన్యాక్రాంతానికి అవకాశం ఉండదు.
మా ప్రభుత్వంలో సామాన్యులకు అన్యాయం జరిగితే గాంధీ భవన్ తలుపులు తట్టవచ్చు.
పోచారం ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆయనతో మాట్లాడాం
ఆయన ఆవేదనను అర్థం చేసుకున్నాం
నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ లో సీనియర్ నేతలకు 70 శాతం పదవులు ఇస్తాం
బాన్సువాడ లో పాత కొత్త నేతల కలయికతో ముందుకు వెళ్తాం
పోచారం కాంగ్రెస్ సిద్ధాంతాలకు, సంక్షేమానికి మద్దతుగా ఉన్నారు...
కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం సాధ్యం..

# గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

- మొదటి పేజి తరువాయి

కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొననందున, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు.

గ్రూప్-1 మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో

పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దర్యాప్తు బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం

డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

**ఆర్థిక కూటమిగా ఎదగాలి**

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు.'డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**సముద్ర తీరంతో అభివృద్ధి**

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

**నీట్, నదీ జలాలపై స్పష్టమైన వైఖరి**

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో

ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు.

జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

## ప్రతిపక్షాలు గెలవవు.. అధికార పక్షాలే ఓడిపోతాయి..

- మొదటి పేజి తరువాయి

ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో దశాబ్దకాలంగా సాగుతున్న ఫాసిస్టు పాలనకు అంతం దగ్గరపడుతోందంటూ ప్రకాశ్ రాజ్ అన్నారు. అడవిలో ఓ క్రూరమృగం సంచరిస్తున్నప్పుడు మిగతా జంతువులు ఎలా అప్రమత్తం అవుతాయో.. నేటి యువత కూడా దేశాన్ని పట్టిపీడిస్తున్న 'రాజకీయ మృగాన్ని' అలాగే పసిగట్టిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడేం భయపడటం లేదు.. మీ రాజకీయాలు మాకు అర్థమయ్యాయి అని యువత ప్రధాని నరేంద్ర మోదీకి చెప్పిందని ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు.

చీజుజు వివాదం కేవలం పరీక్షా వ్యవస్థలోని లోపాల సమస్య కాదని, ఇది దేశ యువత భవిష్యత్తు, వారి అవకాశాలు, న్యాయంపై నమ్మకానికి సంబంధించిన అంశంగా ప్రకాశ్ రాజ్ అభివర్ణించారు. గతంలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు ఉద్యమించినా.. ఉద్యోగాలు, భూములు, జీవనాధారం కోల్పోతామనే భయాలు వారిని వెనక్కి లాగాయని అన్నారు. కానీ యువతకు 'కోల్పోవడానికి ఏమీ లేదు' అంటూ వారి పోరాట స్ఫూర్తిని ప్రశంసించారు.జంతర్‌మంతర్‌లో భారీగా జరిగిన నిరసనలను గుర్తుచేసిన ఆయన.. యువత పార్లమెంట్ వైపు కదలాలని ప్రయత్నించడం దేశ రాజకీయ వ్యవస్థనే కుదిపేసిందన్నారు. ముఖ్యంగా హింసకు దూరంగా ఉండి ప్రశ్నలు అడగడమే యువత బలం అని చెప్పారు. అయితే బీజేపీని ఓడించడం ఒక్కటే పరిష్కారం కాదని ప్రకాశ్ రాజ్ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు గెలవవు.. అధికార పక్షాలే ఓడిపోతాయి అంటూ సంచలన వ్యాఖ్య చేశారు. ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని ఎంచుకునేంత రాజకీయ చైతన్యం యువతలో రావాలని పిలుపునిచ్చారు. ఇది ఒక ఎన్నిక కోసం చేసే పోరాటం కాదు.. న్యాయం, మెరుగైన సమాజం కోసం జీవితాంతం సాగించే ప్రయాణం అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

### మూడు రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్..

## సీఎం చంద్రబాబు కీలక ప్రతిపాదన

- మొదటి పేజి తరువాయి

చంద్రబాబు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని, ఇది దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదే సమావేశంలో, దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు చంద్రబాబు మరో ముఖ్యమైన సూచన చేశారు. దక్షిణాదిలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం వంటి వాటిని.. ఉత్తర భారతదేశంలోని వారణాసి, అయోధ్య, చార్‌ధామ్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థ యాత్ర సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇది దేశ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని తెలిపారు.2047 నాటికి భారత్‌ను 30-35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలన్న జాతీయ లక్ష్యంలో దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన భూమిక పోషిస్తాయని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా 31 శాతంగా ఉందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్లు, తమిళనాడు 2.6 ట్రిలియన్ డాలర్లు, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా ఎదిగే లక్ష్యాలు నిర్దేశించుకున్నాయని, తద్వారా దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని ఆయన వివరించారు. ఈ లక్ష్యాల సాధనకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు.

## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది

- మొదటి పేజి తరువాయి

ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## జగన్ ఏపీపీఎస్సీ, డీఎస్సీ ఒకటే అనుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

ఆ విధి విధానాలేంటో కనీసం తెలియని జగన్ తన పాలనా కాలంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేకపోయారన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో చర్చకు రాకుండా పారిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ, డీఎస్సీ ఒకటే అనేవిధంగా జగన్ చేసిన వ్యాఖ్యల వీడియోను ఈ సందర్భంగా లోకేశ్ పోస్ట్ చేశారు.

## శాసనమండలిలో మంత్రి లోకేశ్ ప్రవేశపెట్టిన 5 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

- మొదటి పేజి తరువాయి

ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సవరణ బిల్లు ఉన్నాయి. వీటితో పాటు ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాసంస్థల (ఉపాధ్యాయుల కేడర్ లో రిజర్వేషన్) సవరణ బిల్లులను కూడా సభ ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఏపీ ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు కూడా మండలి ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లులకు సభ్యులందరూ మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు ప్రకటించారు.

## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

- మొదటి పేజి తరువాయి

సీఎం డీకే శివకుమార్, కేరళ సీఎం సతీశన్, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మిగిలిన ముఖ్యమంత్రులు కలుసుకున్నారు.

దీనికి సంబంధించిన ఫొటోలను ఏపీ సీఎం కార్యాలయం 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కీలక అంశాలు, కేటాయింపులు, ఇతర అంశాలపై చర్చించారు. ప్రధానంగా నీట్ వివాదం, కావేరి జలాలు, నియోజకవర్గాల పునర్విభజనపై తమ అభ్యంతరాలను దక్షిణాది రాష్ట్రాల సీఎంలు అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు.

## సోనియా గాంధీ ఆత్మకథ.. రాహుల్ భావోద్వేగ పోస్ట్

- మొదటి పేజి తరువాయి

భావోద్వేగానికి గురయ్యారు. "అమ్మా.. నిన్ను నాన్ననూ కలిసి చివరిసారి చూసి 35 ఏళ్లకు పైగా దాటింది. నాన్న వెళ్లిపోయినప్పటి నుంచి ప్రతి సవాల్‌ను నువ్వు ఎంతో ధైర్యం, గౌరవంతో ఎదుర్కొన్నావు. నువ్వు ఎదుర్కొన్న కష్టాలు ఏంటో ప్రియాంకకు, నాకు మాత్రమే తెలుసు" అని రాహుల్ ఎక్స్‌లో భావోద్వేగపూరితంగా రాసుకొచ్చారు. తన తల్లి ఆత్మకథను లక్షల మంది చదవబోతున్నందుకు గర్వంగా ఉందన్నారు. వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ బహిరంగంగా చెప్పేందుకు ఇష్టపడని ఆమెకు.. ఈ కథను ప్రపంచంతో పంచుకోవడం ఎంత కష్టమో తనకు తెలుసన్నారు. గురువారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా "పాపా తన అందమైన సోనియాను చూసి గర్వంగా నవ్వుతూ ఉండొచ్చు" అని రాహుల్ పేర్కొన్నారు.సోనియా తన జీవిత ప్రయాణంపై రాసిన ఆత్మకథను నాఫ్ ప్రచురణ సంస్థ నవంబరు 10న హార్డ్‌కవర్, ఈ-బుక్ రూపంలో విడుదల చేయనుంది. దీని ఆడియో ఎడిషన్‌ను పెంగ్విన్ రాండమ్ హౌస్ అందుబాటులోకి తీసుకురానుంది. తొలి ముద్రణలో లక్ష కాపీలను ముద్రించనున్నట్లు ప్రచురణకర్త తెలిపారు. మరోవైపు తన జీవితంలో జరిగిన కీలక ఘట్టాలు, విషయాలను పుస్తకంలో పంచుకున్నట్లు సోనియా తెలిపారు. ఇందులో రాజీవ్ గాంధీతో ప్రేమ, పెళ్లి వంటి విషయాలను పేర్కొన్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లోకి రావడం, అందుకు దారితీసిన పరిస్థితులను పంచుకున్నట్లు ఆమె వివరించారు. తన కుటుంబం గురించే ఎక్కువగా ప్రస్తావించినట్లు తెలిపారు. ఇంకా ఎన్నో అంశాలను ఆమె అందులో పంచుకున్నారు. 'నా జీవితాన్ని రాయడం అంత సులభంగా అనిపించలేదు. లోపలే దాచుకున్న అనుభవాలను బయటపెట్టాల్సి వచ్చింది" అని సోనియా తెలిపారు.

## ట్రంప్‌ది 'ఆర్థిక ఉగ్రవాదం'.. ఓటమి తప్పదు

- మొదటి పేజి తరువాయి

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, సార్వభౌమాధికారానికి ముప్పు కలిగిస్తుందని ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అమెరికా (ఖూూా) అప్పులు 40 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయనే సూచించే మీడియా నివేదికలను ఆయన ప్రస్తావించారు. ఆర్థిక క్రమశిక్షణను పునరుద్ధరిస్తానని అధ్యక్షుడు ట్రంప్ (ఐశీఝ్రీ ుతీబఎజూ) హామీ ఇచ్చినప్పటికీ.. ఆయన అనుసరించిన అనేక విధానాలు రుణ భారాన్ని మరింత పెంచాయని అవి పేర్కొన్నాయి.

**హార్మూజ్‌లో అమెరికా రహస్య షిప్పింగ్ కారిడార్**

ఇరాన్ (×తీుఅ)ను ఆర్థికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా ట్రంప్ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఇరాన్‌కు సాయం చేసే దేశాలు ఆర్థికంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇరాన్ ముప్పును ఎదుర్కోడానికి, దాన్ని ఏకాకిని చేసి, ఓడించడానికి మిత్రదేశాలన్నీ తమతో కలిసి నిలబడాలని పిలుపునిచ్చారు. ఆ దేశం ఎప్పటికీ అణ్వాయుధం కలిగి ఉండకూడదని 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ పెట్టారు.

# జర్నలిస్టుపై దాడి తీవ్రంగా ఖండిస్తూనం.



గుమ్మలక్ష్మీపురం జర్నలిస్టులు తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 20 పెన్ పవర్.** పూసపాటిరేఖలో ఓ ప్రముఖ పత్రిక విలేఖరి పి గోవిందుపై కొందరు వ్యక్తులు దాడి చేయడానికి ఖండిస్తూ గుమ్మలక్ష్మీపురంలో జర్నలిస్టులు గురువారం నాడు నిరసన ర్యాలీ చేపట్టారు.ప్రభుత్వ భూములలో అనధికార లేఅవుట్లు వేశారని పత్రిక మాధ్యమంలో రాయడంతో కొందరు వ్యక్తులు విచక్షణారహితంగా జర్నలిస్టు పై దాడి చేయడం దారుణమని మండిపడ్డారు.దాడి చేసిన వారిపై ప్రభుత్వం ప్రకటించిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం తాసిల్దార్ కు వెనిది పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న పత్రిక సోదరులందరూ పాల్గొన్నారు.



# బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశాలకు పకడ్బందీ ఏర్పాట్లు



**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**విశాఖ దక్షిణం పెన్ పవర్, ఆగస్టు 20 :** విశాఖపట్నం వేదికగా ఆగస్టు 22, 23 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశాలను విజయవంతంగా నిర్వ హించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికా రులతో ఆయన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రులు, ఉన్నతాధికారులు విశాఖకు రానున్న నేప థ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ర్యాడిషన్ బ్లూ, నోవాటెల్ హోటళ్లలో జరగను న్న కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రవాణా, వసతి, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విమానాశ్ర యం, హోటళ్ల వద్ద ప్రత్యేక రిసెప్షన్ డెస్క్‌లు ఏర్పాటు చేసి అతిథులకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. బాధ్యతలు అప్పగించిన అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పాటు విదేశీ ప్రతినిధులతో నిరంతరం సమన్వ యం చేసుకోవాలని ఆదేశించారు. డ్యూటీ అధికారులు, సిబ్బందికి అవసరమైన పాసులను ముందుగానే జారీ చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

22న తొట్లకొండలో మొక్కలు నాటే కార్యక్రమం

22న ఉదయం 8 గంటలకు తొట్లకొండలో బ్రిక్స్ క్రీడా మంత్రుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం 10.40 గంటల వరకు అతిథులు తొట్లకొండలో ఉండనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. అక్కడి వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన మొక్కలను అటవీ శాఖ అధికారులు ఎంపిక చేసి నాటాలని సూచించారు. నాటిన మొక్కల సంరక్షణకు భవిష్యత్‌లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.

తొట్లకొండ కార్యక్రమం అనంతరం ర్యాడిషన్ బ్లూ హోటల్‌లో ద్వైపాక్షిక, యువజన వ్యవహారాలకు సంబంధించిన సమావేశాలు జరగనున్నాయి. 22వ తేదీ సాయంత్రం నోవాటెల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ క్రీడా మంత్రులతో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొననున్నారు. అనంతరం విదేశీ అతిథులతో ముఖ్యమంత్రి గాలా డిన్నర్‌లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి, విదేశీ అతిథులతో కలిపి సుమారు 150 మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున రవాణా, భద్రత, ప్రోటోకాల్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

23న బీచ్ రోడ్డులో ఫ్రెండ్లీ సైక్లింగ్

23వ తేదీ ఉదయం బీచ్ రోడ్డులో ఫ్రెండ్లీ సైక్లింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జివిఎంసి ఆధ్వర్యంలో 40, క్రీడా శాఖ ఆధ్వర్యంలో 25 సైకిళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఉదయం 8 గంటల వరకు నోవాటెల్ నుంచి వైఎంసీఏ వరకు వాహనాల రాకపోకలను నియంత్రించాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు.

సైకిల్ ర్యాలీ జరిగే ప్రాంతంలో వాకింగ్, వ్యాయామం చేసే వారికి కూడా తాత్కాలికంగా అనుమతి ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు. ముందస్తు సమాచారం అందించేందుకు మార్గమధ్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

23వ తేదీ సాయంత్రం రుషికొండ బీచ్‌లో విదేశీ అతిథులకు డిన్నర్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్య ప్రాంతాల్లో స్వాగత బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు విశాఖ, ఆంధ్రప్రదేశ్ స్థానిక సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన సంస్కృతికి ప్రతీకగా థింసా నృత్య ప్రదర్శనకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.

కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో నగర సుందరీకరణ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ స్పష్టం చేశారు. సమీక్షలో శాప్ ఎండీ భరణి, డీసీపీ మణికంఠ, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాధుర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం



**మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**డీజిల్ సబ్సిడీ బకాయిలు రూ.2.8 కోట్లు విడుదల చేయాలి**

**డీజిల్ సబ్సిడీని 9 నుంచి 15 శాతానికి పెంచాలి**

**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఆగస్టు 20 :**విశాఖ హార్బర్ అభివృద్ధితో పాటు మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మ త్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.విశాఖపట్నం హార్బర్ దేశంలోనే అతిపెద్ద మత్స్యకార హార్బర్లలో ఒకటని, సుమారు 900 చిన్న, పెద్ద బోట్ల ద్వారా వేలాది మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మత్స్యకారుల సంక్షేమానికి పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయు డు సహకారంతో విశాఖ హార్బర్‌లో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు చెప్పారు.మత్స్యకార భరోసా మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచడం, ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మరణిస్తే అందించే పరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం వంటి నిర్ణయాలు మత్స్య కార కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న భరోసాకు నిదర్శ నమన్నారు. మత్స్యకారులకు జీపీఎస్ పరికరాలు, సబ్సిడీపై వలలు అందించడంతో పాటు బోట్ల మరమ్మతులకు ఉపయో గపడే క్రేన్‌ను హార్బర్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డీజిల్ సబ్సిడీ బకాయిలు విడుదల చేయాలి

గత ప్రభుత్వ హయాంకు సంబంధించిన రూ.2.8 కోట్ల డీజిల్ సబ్సిడీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మత్స్య శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పెరుగుతున్న డీజిల్ ధరలు, మత్స్యకారుల జీవన వ్యయా లను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అందుతున్న డీజిల్ సబ్సిడీని 9 శాతం నుంచి 15 శాతానికి పెంచాలని కోరారు.

మునిగిన, కాలిపోయిన బోట్లకు పరిహారం

గత రెండు, మూడు సంవత్సరాల్లో ప్రమాదాల కారణంగా అనేక బోట్లు మునిగిపోగా, మరికొన్ని అగ్నిప్రమాదాలకు గురై పూర్తిగా దగ్ధమయ్యాయని వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. ఆయా బోట్ల యజమానులకు ఇప్పటివరకు తగిన నష్టపరిహా రం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను ముఖ్యమంత్రి సహాయనిధి లేదా ఇతర ప్రభుత్వ సహాయ పథకాల ద్వారా ఆదుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

మహిళలకు కుట్టు మిషన్లు అందించాలి

బీసీ మహిళలకు నిర్వహించిన కుట్టు శిక్షణ కార్యక్రమాల్లో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే కోరారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణ ఇచ్చిన సిబ్బందికి కూడా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని కోరారు.

మత్స్యకారుల ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం లభించే వరకు పోరాడుతామని వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టం చేశారు. విశాఖ హార్బర్ అభివృద్ధితో పాటు మత్స్యకార కుటుంబాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూమి పై పెద్దల కళ్ళు



పెన్ పవర్

ప్రభుత్వ భూమిపై పెద్దలు కళ్ళు

ప్రభుత్వ స్థలం పరిస్థితి

గత సంవత్సరం "పెన్ పవర్" దినపత్రికలో ప్రచురించిన వార్త

అవార్డు అందుకున్న జిల్లా ఉత్తమ ఉద్యోగులకు సత్కారం

దేవులపల్లి రామలింగం మృతి పత్రికా రంగానికి తీరని లోటు.

epaper.penpower.in | 2026-08-20 | Page: 7

For more details, visit epaper.penpower.in

- ఈ భూమి ప్రభుత్వానికి చెందినది ఆక్రమణదారులు శిక్షార్హులు:జిల్లా కలెక్టర్
- ప్రభుత్వ భూములు స్థలాలు ఆక్రమణదారులపై కఠిన చర్యలు తప్పవు:
- రూరల్ ఎమ్మార్వో పాల్ కిరణ్
- హెచ్చరిక బోర్డులు సరే ప్రభుత్వ స్థలాన్ని కాపాడేదెవరు ?
- గతంలో పెట్టిన హెచ్చరిక బోర్డుని తొలగించిన ఘనులు
- ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ స్థలాన్ని ఉపయోగించాలంటున్న స్థానికులు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఆగస్టు 20:**విశాఖ తూర్పు నియోజకవర్గం10వ వార్డు సచివాలయం 20 పరిధి రవీంద్ర నగర్ లో ప్రభుత్వ స్థలంపై ఆక్రమణదారుల హవా కొనసాగుతూనే ఉంది.గతంలో రెవెన్యూ, సచివాలయ అధికారులు పెట్టిన హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు, ఈ విషయమై పెన్ పవర్ దినపత్రిక వార్తకు స్పందించిన అధికారులు గురువారం సచివాలయ సిబ్బంది సమక్షంలో ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఎమ్మార్వో ఆదేశాలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఇలా ఉండగా ఏ రకంగా నైనా స్థలం చేజిక్కించుకోవాలని

"ఆ"న్యాయపరమైన పత్రాలు సృష్టించే క్రమంలో పావులు కదుపుతూనే ఉన్నారు.అధికార పార్టీ అండ ఉన్నదనే కారణంతో నేటికీ 15 నెలలైనా ప్రభుత్వం ఆ స్థలము పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆలస్యానికి కారణమని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు పెట్టడమే కాకుండా స్థలాన్ని ప్రభుత్వం స్వాధీన పరుచుకుని ప్రజల అవసరాల మేరకు దానిని ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్





రూరల్ తాసిల్దార్ పాల్ కిరణ్




# ప్రాణాలు పోయక స్పందించడం కంటే ముందే స్పందించండి

- **రహదారులో గుంతల వల్ల వాహనదారులు పడుతున్న కష్టాలు వర్ణానతీతం**
- **అధికారులు స్పందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు.**
- **తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టాలి.**
- **వైసీపీ మండల కార్యదర్శి ముక్కి రాంప్రసాద్, అల్లూరి జిల్లా వైసిపి ఆర్టీఐ అధ్యక్షులు అర్జున్.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 20.**రహదారులపై ఏర్పడుతున్న తీవ్రమైన గుంతల వల్ల వాహనదారులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. అధికారులు స్పందించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల మీద గుంతల కారణంగా కార్లు, బైకులు దెబ్బతింటున్నాయి. టైర్లు పగిలిపోవడం, సస్పెన్షన్లు దెబ్బతినడం జరుగుతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయక స్పందించడం కంటే ముందే స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండల వైసిపి కార్యదర్శి ముక్కి రాంప్రసాద్, అల్లూరి జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు జీ అర్జున్ తెలిపారు. గురువారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ.. డేగలాపుట్, కాంగువీధి, కరీముఖిపుట్ మధ్యలో రహదారిపై భయంకరమైన గుంతలు ఏర్పడిందని, దీంతో రహదారి అధ్వానంగా మారిందన్నారు. రోడ్డుపై ఉన్న భారీ గుంతలతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటుగా వెళ్లే కార్లు, ద్విచక్ర వాహనా దారుల అవస్థలు వర్ణనతీతమన్నారు. రాత్రి సమయాల్లో గుంతలు సరిగా కనిపించక వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. దీంతో ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, నిత్యం ఈ మార్గాల్లో ప్రయాణించే ప్రయాణికులకు తీవ్రమైన వెన్నునొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. గుంతల వల్ల వాహనాలు నెమ్మదిగా వెళ్లాల్సి రావడంతో రాకపోలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, రోడ్లు పాడైపోయినా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వర్షాకాలంలో కూడా కనీసం గుంతలను పూడ్చే ప్రయత్నం అధికారులు చేయడం లేదని, ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల్లో స్పందన కన్పించడం లేదన్నారు. ప్రమాదాలు జరిగి నిండు ప్రాణాలు పోయాక స్పందించడం కంటే, ముందే స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రజల అభివృద్ధి, సంక్షేమమే "టిడిపి" ప్రధాన లక్ష్యం...!

- కొత్త బంగారంపేటలో ఇంటింటా టిడిపి ప్రచార కార్యక్రమం...
- ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు మాజీ జిసిసి చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వి. వి



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 20:** మండలంలోనిబంగారంపేట పంచాయతీ పరిధిలోని కొత్త బంగారంపేట గ్రామంలో గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ఇంటింటా టిడిపి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అవసరాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో ఎం.వి.వి. ప్రసాద్ చర్చించారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా ఆరా తీశారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ...ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు.

ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కాకూరి చంద్రరావు, మాజీ ఎంపీపీ లోతా దేవుడమ్మ, పార్టీ కార్యకర్తలు పాంగిరాజు బాబు, జగిలే బాలరాజు, కయ్యం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నిధులు కేటాయించాలి.


ఎస్ఎఫ్ఐ మన్యం జిల్లా కమిటీ డిమాండ్.



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 20 పెన్ పవర్.** మన్యం జిల్లా పరిధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మరియు కళాశాలల వసతి గృహాలలోవిద్యార్థులందరికీ కనీస సౌకర్యాలైన మంచినీరు,మరుగుదొడ్లు,ప్రహరీ గోడలు,బంకర్ మంచాలు,వంట మనుషులు,ఏఎన్ఎంలను,నైట్ వాచ్మేన్ లను,దోమతెరలు అవసరమైన మేరకు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులు కేటాయించి ఖర్చు చేయాలని ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.గుమ్మలక్ష్మీపురంలో గురువారం నాడు విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బిడ్డిక అనిల్ తెలిపారు.ఈ మేరకు అనిల్ మాట్లాడుతూ,విద్యార్థులకు అవసరమైన దోమతెరలు కూడా పంపిణీ చేయకుండ ఇద్దరు విద్యార్థులకు ఒకటే దోమతెర పంపిణీ చేయడం అన్యాయంగా ఉందని,అనేక ప్రాంతాల్లో ప్రహరీ గోడల కూలి రక్షణ లేని పరిస్థితి ఉందని,గురుకుల పాఠశాల విద్యార్థులకు అందించేలా సమాన వసతులను కాలేజీ హాస్టల్ విద్యార్థులకు అందించాలని,గొరడ బాలికల ఆశ్రమ పాఠశాల హాజరు నమోదులో వస్తున్న సాంకేతిక సమస్యలను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మరియు ఐటిడిఏ పిఓ వెంటనే పరిష్కారం చేయాలి,పాకెట్ మనీ క్రింద విద్యార్థులకు కొంత మొత్తాన్ని ప్రతినెలా ఇవ్వాలని డిమాండ్ చేస్తారు.అలాగే ఈనెల 29 మరియు 30తేదీలలో ఎస్ఎఫ్ఐ ప్లేను సమావేశాలు సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాన్ని రూపకల్పన చేస్తామని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇక రంగారావు,సహాయ కార్యదర్శి గిన్నెల సురేష్, పాల్గొన్నారు.ు

## విదేశీ మార్కెట్లపై ఏపీ పరిశ్రమల గురి

- విశాఖలో అంతర్జాతీయ కొనుగోలుదారు విక్రేతల సమావేశం ప్రారంభం
- 25 దేశాల నుంచి 40 మందికి పైగా కొనుగోలుదారులు 250 కుపైగా పరిశ్రమలు




**విశాఖ, పెన్ పవర్, ఆగస్టు 20 :** రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలు కల్పించే లక్ష్యంతో విశాఖలో అంతర్జాతీయ కొనుగోలుదారు--విక్రేతల సమావేశం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్ర మల అభివృద్ధి సంస్థ, భారత ఎగుమతి సంస్థల సమాఖ్య సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 25 దేశాల నుంచి 40 మందికి పైగా కొనుగోలుదారులు, 250కుపైగా పరిశ్రమలు పాల్గొంటున్నాయి.కొనుగోలుదారులు, పరిశ్రమల ప్రతినిధుల మధ్య వ్యక్తిగత వ్యాపార సమావేశాలు నిర్వహి స్తూ ఎగుమతులు, వాణిజ్య భాగస్వామ్యాలు, ఉత్పత్తుల కొనుగోళ్లపై చర్చలకు అవకాశం కల్పిస్తున్నారు. వ్యవసాయం, ఆహార శుద్ధి, సముద్ర ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, బియ్యం, వస్త్రాలు, రసాయనాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులకు విదేశీ మార్కెట్లలో అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.నాణ్యత, మెరుగైన ప్యాకేజింగ్, అవసరమైన ధ్రువపత్రాలు, అంతర్జాతీయ ప్రమాణాలపై పరిశ్రమలు దృష్టి పెట్టాలని ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు సూచించా రు. ఇటువంటి సమావేశాలు స్థానిక పరిశ్రమలను విదేశీ మార్కెట్లతో నేరుగా అనుసంధానించేందుకు దోహదపడ తాయని పేర్కొన్నారు.

వ్యవసాయ, విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులకు ఎగుమతి అవకాశాలు పెరగడం ద్వారా రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ఆహార శుద్ధి పరిశ్రమలకు ప్రయోజనం కలుగు తుందని అధికారులు తెలిపారు. ఆగస్టు 21 వరకు వ్యాపార సమావేశాలు కొనసాగనున్నాయి.

# మరుగుదొడ్లు లేక ప్రజల ఇక్కట్లు - పట్టించుకోని పాలకులు

- సులాబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో మండల కేంద్రంలో ప్రజల అవస్థలు వర్ణనతీతం.
- ప్రజా మరుగుదొడ్డి నిర్మాణానికి ఎంపీడీవోకు వినతి పత్రం.
- మహిళా సంఘం ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఈశ్వరి, విజయ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 20.** ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లులేక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, దీనిపై పాలకులు పట్టించుకోవడం లేదని మండల మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఈశ్వరి, విజయ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ప్రజా సులాబ్ కాంప్లెక్స్ నిర్మించాలని, సులాబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో మహిళలు చిన్నారులు వృద్ధులు వికలాంగులు దివ్యాంగులు పురుషులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ద్వారా ప్రజా సులాబ్ కాంప్లెక్స్ తక్షణమే నిర్మాణం చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి కే ధర్మరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ప్రజా సులాబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో 23 పంచాయితీల నుండి శనివారం వారపు సంతలో వచ్చే ప్రజలు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు చిన్నారులు సులాబ్ కాంప్లెక్స్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ప్రజా మరుగుదొడ్లు తక్షణమే నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లులేక వివిధ ప్రభుత్వ కార్యాలయలు, బ్యాంకు, వెలుగు కార్యాలయం, ఐసిడిఎస్, తహసిల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో వివిధ సొంత పనులకు వచ్చిన సమయంలో ప్రజా మరుగుదొడ్లు లేక మహిళలతో పాటు పురుషులు, వికలాంగులు, చిన్నారులు, వృద్ధులు ఎవరికి చెప్పుకోలేని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. వినతిపత్రం స్వీకరించి అనంతరం ఎంపీడీవో ధర్మారావు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకు వెళ్తానని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారని వారు తెలిపారు. కాగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం జిల్లా సంబంధిత అధికారులు మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో ఆదివాసి మహిళ సంఘం జిల్లా కార్యదర్శి హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ గార్డెన్ స్కూల్‌లో బాలుడి మృతి



- ఎస్.ఎఫ్.ఐ తీవ్ర ఖండన
- పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి
- కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 20 :** వన్‌టౌన్‌లోని లిటిల్ గార్డెన్ స్కూల్‌లో ఎల్కేజీ విద్యార్థి ప్రణయ్ తేజ 6 మృతి చెందిన ఘటన పై ఎస్. ఎఫ్.ఐ విశాఖపట్నం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్ర హం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవా లని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేసింది.మృత విద్యార్థి కుటుంబాన్ని ఎస్.ఎఫ్ ఐ.విశాఖపట్నం జిల్లా కార్యదర్శి +. అజయ్ పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో చిన్నారుల భద్రత కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. భద్రతా విషయంలో నిర్లక్ష్యం వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రణయ్ తేజ కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల పరిహారం అందించాలని ఎస్. ఎఫ్.ఐ డిమాండ్ చేసింది. అలాగే ఘటనకు బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది.

విశాఖపట్నం నగరంలో పలు ప్లే స్కూళ్లు, ప్రీ స్కూళ్లు సరైన గుర్తింపు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు ఆరోప ణలు వస్తున్నాయని జి. అజయ్ తెలిపారు. నగరంలోని అన్ని ప్లే స్కూళ్లపై జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్లే స్కూళ్లకు అవసరమైన గుర్తింపు, అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని అధి కారులు పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వ హిస్తున్న సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

చిన్నారుల భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయ కుండా విశాఖ నగరంలోని అన్ని ప్లే స్కూళ్లపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐకోరింది. ప్రభుత్వం తక్షణమే స్పం దించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఎస్. ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జి అజయ్ హెచ్చరించారు.

## ఇంటింటికి మన్యం పోలీస్"కార్యక్రమం కస్పా గదబవలసలో.



**కురుపాం ఆగస్టు 20 పెన్ పవర్.** పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలను అందించేందుకు చేపట్టిన"ఇంటింటికి మన్యం పోలీస్"కార్యక్రమాన్ని గురువారం నాడు కురుపాం పోలీస్ స్టేషన్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్ పి.నారాయణ రావు ఆధ్వర్యంలో కస్పాగదబవలస గ్రామంలో నిర్వహించారు.ఈ మేరకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలిసి, వారి సమస్యలను తెలుసుకున్నామన్నారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు,మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగానికి దూరంగా ఉండాలని,మహిళలపై నేరాలు,వేధింపులకు, గృహహింసలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు.మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112కు ఎలా ఫోన్ చేయాలి,గ్రామ పరిధిలో నేరాలు జరిగినప్పుడు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినప్పుడు పోలీసులను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై ప్రజలకు వివరించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ లు,బ్యాంకు ఖాతా వివరాలు,పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించవద్దని,అనుమానాస్పద ఫోన్ కాల్స్,మెసేజ్‌లు,లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి "ఇంటింటికి మన్యం పోలీస్"స్టిక్కర్‌ను అతికించి,ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.ప్రజలు తమ సమస్యలను,ఫిర్యాదులను ఎటువంటి భయాందోళనలు లేకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని,నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.ఈ కార్యక్రమంలో కురుపాం స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్ణపాడు--లాబేసు వంతెనకు ప్రత్యేక నిధులు కేటాయించండి.



**.లాబేసు,పూర్ణపాడు వంతెనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్.**

**గుమ్మలక్ష్మీపురం ఆగష్టు.20 పెన్ పవర్.** పూర్ణపాడు--లాబేసు వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కోరుతూ కురుపాం నియోజకవర్గ ప్రభుత్వ విప్,తోయక జగదీశ్వరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు.ఈ మేరకు బుధవారం అసెంబ్లీ ఛాంబర్‌లో గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మడిసంధ్యారాణి ఆధ్వర్యంలోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి వినతి పత్రం అందజేశారు.గతంలో వంతెన నిర్మాణానికి 10శాతం నిధులు కేటాయించినప్పటికీ టెండర్‌కు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం నిర్మాణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలో 30శాతం నిధులు మంజూరు చేసి,తిరిగి టెండర్లు పిలిచి వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ముఖ్యమంత్రిని కోరారు.పూర్ణపాడు--లాబేసు వంతెన నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఎంతో సౌకర్యం కలగడంతో పాటు,గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆమె తెలిపారు.ప్రజల దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాముకాటు బాధితురాలికి ఆపన్నహస్తం.



- బాసటగా నిలిచిన లోతుగడ్డ జంక్షన్ గ్రామస్తులు.
- ఆర్థిక సాయం, నిత్యావసరాల అందజేత.
- చొరవ చూపిన జనసేన నాయకుడు రామకృష్ణ

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 20.** పాముకాటుకు గురై తీవ్ర అనారోగ్యంతో మంచాన పడిన ఓ నిరుపేద మహిళకు లోతుగడ్డ జంక్షన్ గ్రామస్తులు, యువత అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. స్థానిక జనసేన నాయకుడు కూడ రామకృష్ణ చొరవతో దాతలు ముందుకొచ్చి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. మండలంలోని పెదబరడ పంచాయతీ గున్నమామిడి గ్రామానికి చెందిన కొర్ర దేవి ఏడాది క్రితం ప్రమాదవశాత్తు పాముకాటుకు గురైంది. ఆ సమయంలో జనసేన నాయకుడు రామకృష్ణ ఆమెను పరామర్శించి, ధైర్యం చెప్పడమే కాకుండా స్వయంగా ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యుల సూచనల మేరకు అవసరమైన పరీక్షలు, ఇంజక్షన్లు, మందులు ఇప్పించి దగ్గరుండి వైద్య సేవలు అందేలా చూశారు. అయితే ఎన్ని రకాలుగా చికిత్స చేయించినప్పటికీ దేవి ఆరోగ్యం ఏమాత్రం మెరుగుపడలేదు. ప్రస్తుతం ఆమె అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరిమితమైంది. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దీనస్థితిని గమనించిన రామకృష్ణ మరోసారి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. విషయాన్ని లోతుగడ్డ జంక్షన్ గ్రామస్తులు, యువత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన గ్రామస్తులు, దాతలు గురువారం బాధితురాలికి ఆర్థిక సహాయంతో పాటు కుటుంబానికి సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో పిండి రాజబాబు, ఉలబాల రమణ, శాటపర్తి రమణ, కారం అప్పారావు, జంపా జోసెఫ్, నంబారి రాజు తదితర దాతలు తమ వంతు ఆర్థిక సహకారం అందించారు. గ్రామ పెద్దలు ముట్టడం బాలరాజు, మొట్టడం రమణ, కేశవరావు, రామరాజు, సతీష్, పాండురాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో వైసీపీకి అనుకూల వాతావరణం

**విశాఖలో పార్టీ మరింత బలోపేతం.**

**జగన్‌కు వివరించిన వాసుపల్లి గణేష్ కుమార్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 20 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో వైసీపీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునే పరిస్థితులు ఉన్నాయని విశాఖ దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వ యకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు తాడేపల్లిలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విశాఖలోని తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు.

ఈ సందర్భంగా విశాఖ నగరంలో పార్టీ బలోపేతానికి చేపడు తున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న పోరాటాలను జగన్‌కు వివరించినట్లు వాసుపల్లి తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పోరాటాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో వైసీపీ బలంగా ఉందని, రానున్న స్థానిక ఎన్నికల్లో నియో జకవర్గంలో మెజార్టీ స్థానాలను గెలుచుకుంటామని వాసుపల్లి ధీమా వ్యక్తం చేశారు. దక్షిణ నియోజకవర్గానికే పరిమితం కాకుండా విశాఖ నగరవ్యాప్తంగా ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని అన్నారు.ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయ డంలో విఫలమైందని వాసుపల్లి ఆరోపించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందడం లేదని, ప్రభుత్వ విధానాలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలి పారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని పేర్కొన్నారు.

విశాఖలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్‌ను ఈ సందర్భంగా వైఎస్ జగన్ అభినందించినట్లు తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి భవిష్య త్తులో మంచి అవకాశాలు ఉంటాయని జగన్ పేర్కొన్నారని, కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుం టుందని చెప్పారని వివరించారు.

రానున్నది వైసీపీ ప్రభుత్వమే అని జగన్ పేర్కొన్నట్లు వాసుపల్లి తెలిపారు. పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై ప్రజల తరఫున నిరంతరం పోరాడాలని ఆయన పిలుపునిచ్చినట్లు చెప్పారు.

ఈ సమావేశంలో వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను, పచ్చరిపల్లి రాము, వార్డు అధ్యక్షులు దస్మాంతుల మాణిక్యా లరావు, దొడ్డి బాపు ఆనంద్, పినింట్ల రాజారెడ్డి, ముత్తాబ త్తుల రమేష్, మహమ్మద్ షకీల్, గురజారపు రవి, ముజీబ్ ఖాన్, దస్మాంతుల సంతోషి, మాడుగుల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అరకులో గిరిజన నేతరుల అక్రమ కట్టడాలు తొలగించాలి



**గిరిజన సంఘం డిమాండ్**

**దంబ్రిగుడ పెన్ పవర్ ఆగస్టు 20:-** మండలంలో అరకు గ్రామ పంచాయతీ కేంద్రంలో జోరుగా గిరిజనేతరులు, బినామీ దారులు అక్రమ కట్టడాలు, పెద్ద పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మాణం చేసుకుంటున్నారనీ తక్షణమే వాటిని తొలగించాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి సూర్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు పి సురేష్ కుమార్, మండల అధ్యక్షులు పాంగి. సత్యనారాయణ ఆరోపించారు. గురువారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 1/70చట్టాన్ని తూట్లు పొడుస్తూ గ్రామ కంఠం భూములు, ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి నిర్మాణం జరుగుతుందనీ చెప్పారు.పంచాయతీ అధికారులు, రెవిన్యూ అధికారులు, కొంతమంది గిరిజన ప్రజా ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని విమర్శించారు.ఒకవైపు గిరిజన చట్టాలు 1/70చట్టం పటిష్టంగా అమలు చేయాలనీ గిరిజన ప్రజలు ఆందోళనలు చేస్తుంటే, మరోపక్క గిరిజనేతరులకు అండగా ఉండి అక్రమ కట్టడాలకు ప్రభుత్వం ప్రోత్సాహించడం దుర్మార్గమన్నారు.గిరిజనేతరుడైనా ఏరుబంటి. శ్రీను, కోరుకొండ రమేష్ ఇద్దరు కలిసి ఏకంగా నేరేడు వలస ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కబ్జా చేసి మరి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకుంటున్నారనీ చెప్పారు. అలాగే నేషనల్ హైవే వద్ద తలారి. అప్పలనాయుడు అనే గిరిజనేతరుడు అతి పెద్ద భవనం, రెస్టారెంట్ నిర్మాణం చేసుకుంటున్నారనీ, మరికొందరు కొయ్యల. నందీశ్వరరావు వెల్డింగ్ షాపు యజమాని, అరుకు చివర్లో కొరుకొండ. శ్రీను అక్రమ కట్టడాలు జోరుగా సాగిస్తున్న పంచాయతీ, రెవిన్యూ అధికారులు ఏమి పట్టనట్టు ఉండటం విశేషం అన్నారు. గిరిజనేతరులు, బినామీ దారులు ఇచ్చేకాసులకు కక్కుర్తి పడి పంచాయతీ, రెవిన్యూ అధికారులు ప్రవర్తిస్తున్న తీరు దారుణమన్నారు. అరకు పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, జాయింట్ కలెక్టర్, అరకు పంచాయతీ కేంద్రంలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలనీ, లేకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బినామీ పేర్లతో గిరిజనేతరులు నిర్మాణం చేస్తున్న అక్రమ కట్టడాలు వెంటనే కూల్చలన్నారు. గిరిజన చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న గిరిజన నేతలు పై ఎల్టిఆర్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. గిరిజన నేతరులకు బినామీలుగా కొమ్ముకాస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు రామకృష్ణ, కిముడు. రామచందర్, లైకోన్, సీతారాం, భువనేశ్వర్, రాజ్ గున్, పాంగి. వసంత్, అరుణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరో ఎక్స్‌ప్రెస్ బస్సుల నిర్వహణపై ఆర్టీసీ అధికారుల తనిఖీ



**సమయపాలన, ఛార్జింగ్ ప్రక్రియపై సంతృప్తి**

**ములగాడ, పెన్ పవర్, ఆగస్టు 20 :** గాజువాక నుంచి భోగాపురం విమానాశ్రయానికి నూతనంగా ప్రవేశపెట్టిన ఏరో ఎక్స్‌ప్రెస్ విద్యుత్ బస్సుల నిర్వహణ, మరమ్మతులు, సమయపాలనను విశాఖపట్నం ప్రాంతీయ రవాణా అధికారి బి. అప్పలనాయుడు పరిశీలించారు.

గాజువాక డిపోలోని బస్సుల నిర్వహణ విభాగాలను, విద్యు త్ బస్సుల ఛార్జింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. గాజువాక డిపోతో పాటు భోగాపురం విమానాశ్రయంలో బస్సుల ఛార్జింగ్ సమయం సంతృప్తికరంగా ఉందని తెలి పారు. ట్రాఫిక్ కారణంగా అప్పుడప్పుడు 5 నుంచి 10 నిమి షాల వరకు ఆలస్యం అవుతున్నప్పటికీ, మొత్తంగా బస్సులు నిర్ణీత సమయపాలనతోనే నడుస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం భోగాపురం విమానాశ్రయంలోని బస్ బే వద్ద బస్సుల రాకపోకల సమయాలను తెలిపే బోర్డు లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విమానాశ్రయం నుంచి బయటకు వచ్చే మార్గంలో బస్ బేలు, బస్సుల మార్గాలకు సంబంధించిన సూచికలను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడిం చారు. విశాఖపట్నం జిల్లా నియంత్రణ అధికారులు, పర్యవే క్షకులు, ఇతర సిబ్బంది ఆయా ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

ఏఎస్ఆర్--1 మార్గంలో గాజువాక, ఎన్ఏడీ, గురుద్వార్, మద్దిలపాలెం, ఎంవీపీ/హనుమంతవాక జంక్షన్, ఎండాడ, కార్‌షెడ్, మారికవలస, ఆనందపురం, తగరపువలస మీదుగా భోగాపురం విమానాశ్రయానికి బస్సులు నడుస్తున్నాయి.

ఏఎస్ఆర్--2 మార్గంలో గాజువాక, సింధియా, కాన్వెంట్ జంక్షన్, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, సిరిపురం, గీతం కళాశాల, ఐటీ హిల్స్, మారికవలస, ఆనందపురం, తగరపువలస మీదుగా విమానాశ్రయానికి చేరుకునేలా సర్వీసులు కొనసాగుతున్నాయి.

మార్గాన్ని బట్టి ఛార్జీలు సుమారు రూ.50 నుంచి రూ.300--రూ.400 వరకు ఉంటాయని, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి ప్రయాణ సమయం 45 నిమిషాల నుంచి రెండు గంటల వరకు ఉండవచ్చని అధికారులు తెలిపారు. విమాన ప్రయాణికులు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయానికి వెళ్లేటప్పుడు కనీసం గంట ముందుగా బయలుదేరితే సౌకర్యవంతంగా, సురక్షితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించవచ్చని సూచించారు.

ప్రయాణికులు ఏరో ఎక్స్‌ప్రెస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ రవాణా అధికారి కోరారు.

ఈ కార్యక్రమంలో గాజువాక డిపో మేనేజర్ పి. మల్లేశ్వరరా వు, సహాయ మేనేజర్ రవాణా తులసి, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చింతపల్లి ఎల్పిజి గ్యాస్ గోదామును తనిఖీ చేసిన జిల్లా విజిలెన్స్ మరియు మానటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాస్



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్ట్ 20.** మండల కేంద్రంలోని గిరిజన కోఆపరేటివ్ సొసైటీ నిర్వహిస్తున్న ఎల్పిసి గ్యాస్ గోడౌన్ జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాసు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం గ్యాస్ గోదాము సందర్శించిన ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల సరఫరా మరియు పంపిణీ విధానం, గిరిజన వినియోగదారులకు చేరుతున్న సమయం తదితర అంశాలపై గోడౌన్ సిబ్బందిని ఆయనే వివరణ అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్లు మండల కేంద్రానికి సకాలంలో చేరుతున్నప్పటికీ అవి వినియోగదారులకు చేరడంలో ఎందుకు ఆలస్యం అవుతుంది అనే విషయంపై ఆయన ప్రశ్నించారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ మరియు జరుగుతున్న అవతలపై సంబంధించిన అంశాలను ఆయన కూలంకశంగా పరిశీలించారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్లను నిర్ణీత సమయంలో అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. పంపిణీ విషయంలో జాప్యానికి గల కారణాలను ఆయన తప్పుపట్టారు. అవకతవకలకు పాల్పడే వ్యక్తులను తమ దృష్టికి తీసుకుని వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతంలో ఉజ్వల పథక లబ్ధిదారుల సంఖ్య కోసం తాము ఆరా తీస్తున్నామన్నారు ఆకస్మిక తనిఖీ ద్వారా గ్యాస్ సరఫరా వ్యవస్థలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. గ్యాస్ కొరత ఏర్పడడానికి కారణమైన సిబ్బందిపై చర్యలు తీసుకునే విధంగా కార్యాచరణ మొదలుపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి ప్రజా ప్రతినిధులు అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ జయతి ప్రభాకర్, మండల యువ నాయకుడు ఏపూరి సోమలింగం, పాడి సోమేశ్, వసుపరి శ్రీనివాసరావు, పండా ఈశ్వర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అరకు వ్యాలీలో సీఎం పర్యటన ఏర్పాట్లు.



**పరిశీలనలో భాగంగా అమలాగూడ, గన్నెల గ్రామంలో హెలిప్యాడ్ స్థలాన్ని తనిఖీ చేసిన.**

**జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ.**

**అరకులోయ పెన్ పవర్ ఆగస్టు 20:** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అరకు లోయ పర్యటన నేపథ్యంలో అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ గురువారం అరకు వ్యాలీ మండలం గన్నెల గ్రామంలో పర్యటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా హెలిప్యాడ్ నిర్మాణానికి అనువైన స్థలాలను ఆమె ఆర్ ఌ బి, రెవిన్యూ, పోలీస్, మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో గేన్నెల, అమలగూడ గ్రామంలో స్థలాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, గన్నెల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడంతో పాటు గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను బలోపేతం చేసే 'సంజీవని' పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించిన లాజిస్టిక్స్, ప్రోటోకాల్, భద్రతా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు.

హెలిప్యాడ్ నిర్మాణ స్థలం వద్ద గాలి వీచే దిశ, కాన్వాయ్ కదలికలు, ల్యాండింగ్ భద్రత, బారికేడింగ్ ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎటువంటి అసౌకర్యాలు లేకుండా పనులు ఏర్పాట్లు పూర్తి చేయాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల్ తహశీల్దార్ శ్రీధర్ రాజు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, ఆర్ ఌ బి ఈ ఈ ఎం ఎల్ వి సాగర్, పోలీస్ శాఖ స్టేషన్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు, డిఇ వెంకట రమణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


## బట్టపనుకుల పాఠశాల విద్యార్థి మృతి

**శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 20:** ముక్కు పచ్చని ఆరని ఏడేళ్ల చిన్నారి ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటుకున్నాయి. మండలంలో బట్ట పనుకుల పంచాయతీ కాట్రగడ్డ గ్రామానికి చెందిన మామిడి కౌసల్య బట్టల ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి చదువుతోంది. అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు వైద్య సేవలు పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో గ్రామంలోనూ పాఠశాలలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి

## టిడిపి యువ కార్యకర్త బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి...!



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 20:** తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్త శెట్టి బాలరాజు బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. మండలంలో శరభన్నపాలెం గ్రామానికి చెందిన శెట్టి బాలరాజు కు గత రెండు రోజుల క్రితం రావడంతో విశాఖపట్నం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడ వైద్య సేవలు అందించిన అనంతరం స్వగ్రామానికి తీసుకో వెళ్లాలనిడాక్టర్లు సూచించడంతో బుధవారం సాయంత్రం ఇంటికి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. అయితే అదే రోజు రాత్రి 2 గంటల సమయంలో మృత్యువాత పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో చురుకైన పాత్ర వహించే ఆయన లేని లోటు ఈ ప్రాంతంలో తీర్చలేనిదని టిడిపి సీనియర్ నాయకురాలు పనసల ఇంద్ర తెలిపారు. బాలరాజు మృతిపట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి పరామర్శ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20:** స్థానిక 50వ డివిజన్ దుర్గా నగర్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరామర్శించారు. స్థానిక నాయకుల ద్వారా అగ్ని ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తక్షణ సాయంగా నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రిని అందజేశారు. అనంతరం అర్బన్ తహసీల్దార్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి, అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.

## జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా తురకల నిర్మల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20:** జిల్లా మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా సమైక్య అధ్యక్షురాలిగా తురకల నిర్మలను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తురకల నిర్మల సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమాఖ్య కార్యకలాపాలు, మహిళల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం తదితర అంశాలపై చర్చించారు. తనను జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నుకున్నందుకు నిర్మల కృతజ్ఞతలు తెలిపారు. మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారత కోసం సమాఖ్య ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే వాసును కలిసిన వారిలో దుర్గా, సావిత్రి, ఆదిలక్ష్మి, జయంతి ఉన్నారు.

## గాడాల పంచాయతీలో లక్షల విలువైన సామాగ్రి మాయం ?

- కార్యదర్శి లేక గుమస్తాదే హవా ప్రజా సమస్యలు గాలికి
- గ్రామం నిండా అక్రమ లేవట్లే
- ఆదాయానికి గండి




**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు 20:**కొన్ని నెలలుగా గాడాల గ్రామపంచాయతీలో పూర్తిస్థాయి కార్యదర్శి లేకపోవడంతో సచివాల యంలోని గుమస్తా ప్రసాదు ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు ఆరోపిస్తు న్నాయి. గ్రామంలో నలు దిక్కుల అక్రమ లేఔట్లు పుట్టగొడుగులుగా పట్టు కొస్తున్నాయి. వాటి నుంచి పంచాయతీకి రావాల్సిన ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని విమర్శలు వస్తున్నాయి. గ్రామంలో పంచాయతీ పాలకవర్గం పరిపాలన లేకపోవడంతో గ్రామంలోని కొందరు రాజకీయ నాయకులతో గుమస్తా కుమ్మక్కయి పాత పంచాయతీ కార్యాల యాన్ని కూలగొట్టి విలువైన సామాగ్రి, ఎంతోకాలంగా వినియోగం లేని పంచా యతీ కి సంబంధించిన పాత ట్రాక్టర్లు ,ఆటో రిక్షాల స్క్రాప్‌అనధికారంగా విక్రయించినట్లు ప్రజా సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి. పంచాయతీకి సంబంధం లేని ప్రైవేట్ వ్యక్తులు, గుమస్తా కలిసి లక్షలాది రూపాయలను స్వాహా చేశారని ఆరోపణలు వస్తున్నాయి. గత 20 సంవత్సరాలుగా ఇదే పంచాయతీలో గుమస్తా తిష్ట వేయడంతో గ్రామంలోని ప్రజా సమస్యలను పట్టించు కోవడం లేదని, పారిశుధ్యం, డ్రైనేజీల నిర్వహణ, అధ్వానంగా ఉందని, కొన్ని వీధుల్లో చీకటి రాజ్య మేలుతోందని, దళిత పేటలకు మంచినీరు నివ్వడం లేదని, స్థానిక రాజకీయ నాయకుని మాటే వేదవాక్యంగా గుమస్తా అమలు చేస్తున్నాడని ప్రజాన్యాయపోరాట సంఘం అధ్యక్షుడు పోసుపో యెహోషువా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పంచాయతీ సచివాల యానికి వెళ్ళిన ఏ రోజు గుమస్తా కార్యాలయంలో ఉండరని, ఒకవేళ ఉన్న కార్యదర్శి లేరని, నిధులు లేవని, తానేం చేయలేనని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వాపోయారు. పాత పంచాయతీని కూలగొట్టేసారని విలువైన సామాగ్రిని, స్క్రాప్ ను గుమస్తా, స్థానిక రాజకీయ నాయకుడు కలిసి అమ్మేసుకున్నారని ఆరోపించారు. దీనిపై గుమస్తాను అడిగితే , ఇదంతా ఉన్నతాధికా రులకు తెలిసే జరిగిందని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. ఇటీవల వారం రోజులుగా ఎటువంటి అధికారికమైన సెలవు లేకుండానే వ్యక్తిగత పనుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లినట్లుగా తెలుస్తుంది. అయినా పంచాయతీకి పూర్తిస్థాయి కార్యదర్శిని నియమించాలని , 20 సంవత్సరాలుగా కార్యాలయంలో తిష్ట వేసి, అక్రమార్కులతో చేతులు కలిపి పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న బదిలీ చేయాలని ప్రజా సమస్యలను ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయతీ ఉన్నత అధికారులకు యెయోషువా విజ్ఞప్తి చేశారు.

# అల్లూరి జిల్లాను కరువు జిల్లా గా ప్రభుత్వం ప్రకటించాలి.

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్.



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 20.** అల్లూరి జిల్లాను కరువు జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భోనంగి చిన్నయ్య పడాల్

ప్రభుత్వాన్ని కోరారు. గురువారం చింతపల్లి, జికేవిది రెండు మండలాల పార్టీ నాయకుల సమావేశం జీకే విధి మండల కార్యదర్శి, అంపురంగి బుజ్జిబాబు అధ్యక్షతన చింతపల్లి లో జరిగింది, ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ లెనినో వర్షా భావ పరిస్థితులు కారణంగా తగిన వర్షపాతం లేక వరి ఆకుమళ్ళలోనే ఆరిపోయిందని అన్నారు. అనేకచోట్ల కొండ వాగు వంకల్లో వచ్చిన నీటితో నాట్లు వేసినప్పటికీ రానున్న కాలంలో వర్షాలు లేకపోతే ఆరిపోయే పరిస్థితులు కనబడుతున్నాయని ముందు జాగ్రత్తచ ర్య గా ప్రభుత్వం గిరిజన రైతులను కరువు జిల్లాగా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వేలాది ఎకరాల్లో వరి నాట్లు వెయ్యలేదని ఏం చేయాలో తెలీక దిక్కుతోచని పరిస్థితిలో గిరిజన రైతాంగం ఉందని అనేక చోట్ల రిజర్వాయర్లు ఉన్నప్పటికీ అడుగంటి పోవడంతో రైతులకు చుక్కనీరు దక్కలేదని చెప్పారు, జీవో నెంబర్ 3, 1/70 చట్టం రక్షణకై గిరిజన సంఘాలు గిరిజనులు అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం కర్కాశంగా ఉందని కమిటీల పేర్లతో కలయిపన చేస్తున్నారని మండిపడ్డారు, ఈ ప్రాంతంలో గెలిచిన వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అసెంబ్లీకి వెళ్లి గిరిజనుల యొక్క గోడు తెలియజేయలేకపోయారని ఇటువంటి ఎమ్మెల్యేలు ఉన్నా లేకపోయినా ఒకటేనని వారి పదవికి రాజీనామాలు తర్వాత ఉప ఎన్నికల్లో ఎన్నికైన ఎమ్మెల్యేలు అయినా అసెంబ్లీకి వెళ్లి గిరిజన గోడుని లేవనెత్తారని అన్నారు, లేదంటే సభాపతి కలగజేసుకొని శాసనసభ సభ్యత్వాన్ని బర్తరఫ్ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జీకే వీధి చింతపల్లి మండలం కార్యదర్శిలు, అంపురంగి బుజ్జిబాబు, పాంగి ధనుంజయ్, బాలయ్య, చంటిబాబు, పరమేశ్వరరావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరం వ్యవసాయ పాలిటెక్నిక్‌లో మిగిలిన సీట్లకు నోటిఫికేషన్



### 26న ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 20 :** రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామంలో ఉన్న వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి రెండు సంవత్సరాల వ్యవసాయ డిప్లమో కోర్సులో మిగిలిన సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. డి. సుధాకరరావు తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశం పొందేందుకు 10వ తరగతి ఉత్తీర్ణులు, ఇంటర్ ఉత్తీర్ణులు లేదా ఇంటర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆగస్టు 26న పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు ప్రాంతీయ పరిశోధనా కేంద్రానికి హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు ప్రవేశ ప్రక్రియకు అవసరమైన అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో నిర్ణీత తేదీన హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలిపారు. వ్యవసాయ రంగంలో డిప్లమో విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను గడువులోగాపరిష్కరించాలి



### కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20:**నగరపాలక సంస్థ పరిధిలో ఇన్ ప్రిన్సిపుల్ లేఅవుట్ ప్యాట్రన్(ఐపిఎల్పీ) ప్రక్రియ పూర్తయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పుష్కరించాలని కమిషనర్ రాహుల్ మీనా అధికా రులను ఆదేశించారు. గురువారం నగరంలోని గాదాలమ్మ నగర్లో పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఐపిఎల్పీలను తనిఖీ చేసి, పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, వాటి పురోగతిపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లేఅవుట్లలో ఓపెన్ స్పేస్, ఎమినిటీస్, డ్రెయిన్లు , రోడ్ల వెడల్పును క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, లోపాలు లేదా అభ్యంతరాలు ఉంటే.. వాటిని స్పష్టమైన వివరాల తో రిమార్క్స్ నోట్ చేసి తదుపరి అనుమతుల కోసం పంపాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, జాప్యానికి తావు ఉండకూడదని హెచ్చరించారు. దరఖాస్తులను క్రమబద్ధీకరించే క్రమంలో 'ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్' (ముందు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత) విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఏసీపీ కొండలరావు, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

# విశాఖను ఎండబెట్టి... అదానీకి అభిషేకం!




- ఆరిలోవకు చుక్కనీరు లేదు... డేటా సెంటర్‌కు మాత్రం గోదారి నీళ్లు!
- దేవుడి భూమి కాజేసినా బిజెపి ఆర్ఎస్ఎస్ మౌనం - సిపిఎం ఫైర్

**విశాఖ తూర్పు పెన్ పవర్, ఆగస్టు 20:** కార్పొరేట్ల కోసం విశాఖ ప్రజలను దాహంతో చంపుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "విశాఖను వినాశనం చేసి అదానీపట్నం చేసే కుట్రను సహించం. ప్రజల మనోభావాలను గౌరవించి గూగుల్-అదానీ డేటా సెంటర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు.

గురువారం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం.జిల్లా కార్యదర్శి యం. జగ్గునాయుడు. డా. బి. గంగారావు.తదితర నేతలతో కలిసి ఆయన ముడసర్లోవ జలాశయం, డేటా సెంటర్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు.

### ప్రజలకు నీళ్లు లేవు... కంపెనీలకు కుళాయి

ముడసర్లోవ రిజర్వాయర్ పూర్తిగా ఎండిపోయి ఆరిలోవ, తర్లువాడ, రాంబిల్లి ప్రజలు తాగునీటికి అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజల దాహం తీర్చాల్సిన ప్రభుత్వం, అదే నీటిని 3.5 టి యం సి డేటా సెంటర్‌కు తరలించాలని చూస్తోంది. ఒకవైపు సీఎం చంద్రబాబు 3.5 టీఎంసీ అంటారు, మరోవైపు మంత్రి లోకేష్ 3 టీఎంసీ అంటారు. అసెంబ్లీ సాక్షిగా అదానీ చెప్పిన అబద్ధాలనే వల్లె వేస్తున్నారు" అని ఆరోపించారు.

### దేవుడి భూమిపై కూడా కన్ను

"3 ఏళ్ల క్రితం మధురవాడలో అదానికి ఇచ్చిన 300 ఎకరాలు అలాగే ఉన్నాయి. వాటిని వాడకుండా ఇప్పుడు సింహాచలం దేవస్థానం 160 ఎకరాలను ముడసర్లోవలో కాజేశారు. 40 ఏళ్లుగా పంచగ్రామాల సమస్య పరిష్కరించని ప్రభుత్వం, కార్పొరేట్లకు మాత్రం రెడ్‌కార్పెట్ వేస్తోంది" అన్నారు.

"సింహాచలం భూములు పోతుంటే బిజెపి, ఆర్ఎస్ఎస్, విహెచ్పీ నిద్రపోతున్నాయా? మత కల్లోలాలు రెచ్చగొట్టడం తప్ప దేవస్థానం ఆస్తులు కాపాడే దమ్ముందా? కార్పొరేట్లకు కైంకర్యం చేయడానికేనా వీరున్నది?" అని శ్రీనివాసరావు సూటిగా ప్రశ్నించారు.

రూ10కి కొని రూ 1కి అమ్మే దోపిడీ .ప్రభుత్వం యూనిట్ కరెంట్ 9-10కి అదానీ నుంచి కొని, అదే కరెంట్‌ను 1కి అదానికి ఇవ్వడం అన్యాయమన్నారు. "రుషికొండను బోడిగుండు చేశారని గగ్గోలు పెట్టిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు విశాఖలో 3 బోడిగుండ్లు చేస్తోంది. నివాస ప్రాంతంలో డేటా సెంటర్ పెట్టి విశాఖను ల్యాండ్ మైన్‌గా మారుస్తున్నారు" అని విమర్శించారు.

"ప్రజలను అడిగకుండా పనులు చేస్తే ఊరుకోం. ఢిల్లీ, బీహార్, జార్ఖండ్ యువత తిరగబడినట్టే ఏపీ యువత కూడా తిరుగుబాటు చేస్తుంది" అని హెచ్చరించారు.


### అసెంబ్లీలో నాటకం

డేటా సెంటర్ నష్టాలపై మాట్లాడిన నెల్లిమర్ల ఎమ్మెల్యే మాధవి గొంతు నొక్కి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మంత్రి లోకేష్ మాట్లాడారని సిపిఎం ఆరోపించింది.

డేటా సెంటర్ ప్రధాన ద్వారం వద్ద భారీ పోలీస్ బందోబస్తు,మరియు డ్రోన్ కెమెరాతో సిబ్బంది పహారాకాశాలు.

కార్యక్రమంలో ఆర్కే ఎస్ వి కుమార్ ఈ మనీ వి కృష్ణారావు నరేంద్ర కుమార్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# "చిన్న దోమ... పెద్ద ప్రమాదం!"



- నిల్వ నీరే దోమల ఫ్యాక్టరీ - ఇంటి నుంచే యుద్ధం చేద్దాం
- ప్రపంచ దోమల దినోత్సవం

**విశాఖ తూర్పు పెన్ పవర్, ఆగస్టు 20:** చిన్న దోమ కాటు ప్రాణాలతో చెలగాటమాడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. 1897 ఆగస్టు 20న దోమల ద్వారా మలేరియా వ్యాపిస్తుందని శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ కనుగొన్న రోజును ప్రపంచ దోమల దినోత్సవం గా జరుపుకుంటారు.

తూర్పు జోన్ కమిషనర్ ఆదేశాల మేరకు,ఇన్స్పెక్టర్ సిరి వెంకటేశ్వరరావు. తూర్పు వార్డులైన 12వ వార్డు పరిధిలో గురువారం ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించారు.

డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వర్షాకాలంలో విజృంభిస్తాయి. విశాఖలోనూ కేసులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా దోమలను తరిమే 3 సూత్రాలు:

1. నీరు నిల్వ వద్దు - వారం వారం కూలర్లు, కుండీలు శుభ్రం చేయాలి
2. చుట్టూ పరిశుభ్రత - చెత్త, మురుగు లేకుండా చూడాలి
3. రక్షణ తప్పనిసరి - దోమతెర, ఆయింట్‌మెంట్ తప్పనిసరిగా వాడాలి

జీవీఎంసీ ఫాగింగ్‌కు సహకరించాలని, ఇంటి నుంచే దోమలపై యుద్ధం ప్రారంభించాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ జగదీశ్వరి మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రతం కోసం గోకవరంలో రద్దీగా ఉన్న పూల మార్కెట్





**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 20:–** నేడు వరలక్ష్మి వ్రతం మహిళలకు ఎంతో ప్రత్యేకమైన ప్రాముఖ్యత కలిగిన రోజు ఈ వ్రతం నాడు ప్రత్యేక పూజలు నిర్వహిస్తే తమ మాంగల్యం ఆరోగ్యకరంగాను కుటుంబం క్షేమంగాను అష్టైశ్వర్యాలతో ఉంటారని ఒక నమ్మకంతో ప్రతి హిందూ మహిళ ప్రత్యేకమైన నిష్టతో ఈ వరలక్ష్మీ వ్రతం చేస్తారు. దీనికి సంబంధించి గురువారం గోకవరంలోని పలు పూలు పండ్ల దుకాణాలు మహిళలతో కిటకిటలాడాయి.దీనితో పూలు పండ్లు ధరలు ఆకాశానంటాయి సాధారణ గృహిణి వరలక్ష్మి వ్రతం పూజ నాచరించడానికి పూలు పండ్లు కూడా కొనాలంటే పదిసార్లు ఆలోచించి తప్పనిసరి పరిస్థితిలో కొనుగోలు చేశారు. ఇక వరలక్ష్మీ వ్రతం అంటే ప్రతి మహిళా ఎంతో కొంత కనీసం అరగ్రాము బంగారం కొనుక్కోవాలని ఒక మంచి పట్టుదలతో సంవత్సరం అంతా ఎదురు చూస్తారు అటువంటి మహిళలకు కూడా బంగారం కొనుక్కునే అంత అవకాశం లేకుండా బంగారం ధరలు గత సంవత్సర కాలంగా ఆకాశాన్ని అంతటములతో ఎంతోమంది మహిళలు బంగారం కొనుగోలు చేసుకోలేక సరైన పనులు లేక ఇబ్బంది పడ్డారు. వచ్చే ఈ సంవత్సరంలోనైనా అతల్లి కరుణించి మా కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కేలాగా ఆశీర్వాదం చేయాలి తల్లి అంటూ ప్రత్యేక పూజలు చేయడానికి సిద్ధపడ్డారు.

# కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ఆగస్టు 22న ప్రత్యేక 22-ఏ మేళా



**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 20:**కొవ్వూరు డివిజన్ పరిధిలో 22–ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 22వ తేదీ శనివారం ప్రత్యేక 22–ఏ మేళా నిర్వహించనున్నట్లు కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ఆనందరావు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ, ఆగస్టు 22న ఉదయం 11 గంటల నుంచి కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక 22–ఏ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొవ్వూరు డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 22–ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు లేదా పరిష్కరించాల్సిన అంశాలు ఉన్న అర్జీదారులు, తమ భూమికి సంబంధించిన అవసరమైన పత్రాలు, ఆధారాలతో మేళాకు హాజరై దరఖాస్తులు సమర్పించవచ్చని ఆర్డీవో తెలిపారు. దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. నిషేధిత జాబితాలో తమ భూములు ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హత కలిగిన భూయజమానులు ఈ ప్రత్యేక మేళాను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో కె. ఆనందరావు సూచించారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఎస్సై ఎల్. శ్రీను నాయక్



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు:20:**ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు సహకరించాలని సీతానగరం ఎస్సై ఎల్.శ్రీను నాయక్ అన్నారు. మండలంలోని మిర్తిపాడు గ్రామంలో గురువారం నాడు పోలీసులవిస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గ్రామాల్లో యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై గ్రామస్తులకు సూచించారు.

# క్వారీ ఏరియా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**45 వార్డులో కొయ్యల రమణ ఆధ్వర్యంలో టీడీపీలోకి 100 మంది చేరిక**

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఆగస్టు 20:**బడుగు, బలహీన వర్గాల నివసించే క్వారీ ప్రాంతా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు అన్నారు. ఈ ప్రాంతంలో సుమారు రూ.95 కొట్ల రూపాయలతో మంచినీటి సదుపాయాలు కల్పిస్తున్నా మన్నారు. శ్రీ కోటిలింగాల ఆలయం ధర్మకర్తల మండలి చైర్మన్ కోయ్యాల రమణ ఆధ్వర్యంలో వైసిపి పార్టీకి చెందిన సుమారు 115 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి పార్టీ కండవాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో క్వారీ ప్రాంతంలో యువత పై అప్పటి నాయకుడు ఒకరు పోలీస్ కేసులు పెట్టి బెదిరించి వైసీపీ పార్టీలోకి చేర్చుకున్నారని, ఎన్నికల తర్వాత గాలికి వదిలేసారని విమర్శించారు. ఈ ప్రాంతంలోని ఆలయాలు, చర్చుల అభివృద్ధికి బి సి టి తరపున నిధులు సమకూరుస్తానని అన్నారు. కూటమీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ముందుగా కోయ్యాల రమణ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా వార్డులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సుమారు రెండు కోట్ల రూపాయలతో డ్రైనేజీలు, రోడ్లు, మంచినీటి, లైట్లు వంటి అభివృద్ధి పనుల చేశారని ,పుష్కరానికి మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మాజీ ఎంపీ భరత్ ప్రచార ,ఆర్భాటాలకు పరిమితమయ్యారని, అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, చల్లా శంకర్రావు, మొకమాటి సత్యనారాయణ, చిన్ని అనిల్ వడ్డీ కిషోర్, దాస్ గారు శివాజీ గారు గుర్రం రాజేష్ , గణేష్ , విజయ్ తదితరులు పాల్గొన్నారు


03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


## ఆరోగ్యకరమైన సమాజాన్ని కోసం దోమలను నిర్మూలిదాం





దోమల దినోత్సవం కార్యక్రమం లో డాక్టర్ తిరన్

**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 20:–**జి. కొత్తపల్లి పి.హెచ్.సి వైద్య సిబ్బంది డా. తిరన్, డా. నిఖిత పర్యవేక్షణ లో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.సుధాకర్ రెడ్డి సమక్షంలో కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం మరియు అనంతరం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు . "మనమందరం కలసి ముందుకు అడుగు వేస్తే దోమలను నిర్మూలించగలం,వ్యాధులను నియంత్రించగలం,ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం అనే ఈ సంవత్సరం నినాదం తో ముందుకు వెళ్లాలని సర్. రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా అనేది ఆడ అనాఫిలిస్ దోమవలన సోకుతుందనే విషయాన్ని 1897ఆగస్టు 20న ప్రపంచానికి తన పరిశోధన ద్వారా తెలియపరచుట వలన ఆగస్టు 20వ తేదీ ని అంతర్జాతీయ దోమల నివారణా దినోత్సవం గా జరుపుతారని తెలిపారు.ఎమ్.పి. హెచ్.ఏ. పవన్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం గురించి అవగాహన కలిగి సమాజానికి దోమల నిర్మూలనలో తమవశీతు కృషి చేయాలని డెంగ్యూ,మలేరియా,ఫైలేరియా,చికెన్ గున్య వంటి కీటక జనిత వ్యాధులు నిర్మూలనలో మంచి పాత్ర పోషించాలని సమిష్టి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో కళాశాల లెక్చరర్స్ చైతన్య,జి. శ్రీనివాస్ వైద్య సిబ్బంది మోనిక,అరుణ, విశ్వనాధం,ప్రభావతి,వెంకటలక్ష్మి,పవన్,రమణ,ఎమ్. శ్రీనివాస్, అప్పారావు, ఆశాలు నాగలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఆగస్టు 20;** మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ జీలుగుమిల్లి మండలం చిర్రివారిగూడెంలో నిర్వహించిన ఆల్ ఇండియా పాస్టర్స్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జీలుగుమిల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్య, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటాన్ని గుర్తుచేశారు. ఆయన ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని విజయ్ కుమార్ కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ ప్రెసిడెంట్ దారా మనోజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ అరుణ్, బొంతు రామకృష్ణ, తలారి సతీష్, మెండం సంతోష్ కుమార్, మెండం భాస్కరరావు, అంబేద్కర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న కాకినాడ రూరల్‌లో 'వన్ మంత్--వన్ విలేజ్--ఫోర్ విజిట్స్'



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 20:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు చేపట్టిన 'వన్ మంత్--వన్ విలేజ్--ఫోర్ విజిట్స్' కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీన కాకినాడ రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమం ఈ నెల 21న ప్రభుత్వ సెలవు కారణంగా శుక్రవారానికి బదులుగా శనివారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు గమనించాలని సూచించారు.రమణయ్యపేటలోని కాకినాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 22న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి నేరుగా ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలపై అర్జీలు సమర్పించాలని కోరారు.డివిజన్, మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు శనివారం ఉదయం 9.30 గంటలకే కాకినాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయానికి విధిగా చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు



**అంబాజీపేట, పెన్ పవర్, ఆగస్టు 20:**స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మేటి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చేసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి కంప్యూటర్ టెక్నాలజీని తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ అని, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేశారని అన్నారు. చిన్న వయస్సులోనే రాజీవ్ గాంధీ భారతదేశం ప్రధానిగా యువతకు ఉద్యోగ అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానంలో తగిన విప్లవాత్మక మైన మార్పులను తెచ్చి భారతదేశమును ఇప్పటికీ అభివృద్ధి చెందే విధముగా చేసిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందని అని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మాచవరపు శివన్నారాయణ, ములపర్తి మోహన్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్, ఆదుర్తి నారాయణమూర్తి, మహమ్మద్ హబీబ్, ములపర్తి శ్యామలరావు, మహిళా నాయకురాలు కొల్లు సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# పీవీటీజీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట





- మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- నీతి తారా వ్యవస్థతో డేటా ఆధారిత పర్యవేక్షణ

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 20:** పోలవరం జిల్లాలోని ప్రత్యేకంగా బలహీన గిరిజన తెగలు అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం అధికారి కె. లవన్‌రెడ్డి తెలిపారు. పీవీటీజీ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, జీవనోపాధి, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

రంపచోడవరం మండలం పందిరిమామిడి జంక్షన్‌లోని కృషి విజ్ఞాన కేంద్రం సమావేశ మందిరంలో గురువారం 16 ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సంబంధిత మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లవన్‌రెడ్డి మాట్లాడుతూ పీవీటీజీ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించి, అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

**నీతి తారా వ్యవస్థపై శిక్షణ**

భారత ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నీతి తారా శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందన్నారు. ఈ వ్యవస్థను ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో సమర్థవంతంగా ఎలా వినియోగించాలి, పీవీటీజీల అభివృద్ధికి డేటాను ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. డేటా సేకరణ, సమర్పణ, పర్యవేక్షణ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ట్రాక్ చేయడం తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని తెలిపారు.

**మూడు ఆస్పిరేషనల్ బ్లాకుల్లో వినియోగం**

వై.రామవరం, గంగవరం, మారేడుమిల్లి ఆస్పిరేషనల్ బ్లాకులకు సంబంధించిన నీతి తారా వ్యవస్థలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని లవన్‌రెడ్డి తెలిపారు. ఆయా మండలాల్లోని పీవీటీజీ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించడం, ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించడం, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం కోసం ఈ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు తెలిపారు. పీవీటీజీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, పోషణ, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, వ్యవసాయం, జీవనోపాధి వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ డీడీ షేక్ అహ్మద్ షరీఫ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. పి. సరిత, డీఆర్‌డీఏ పీడీ డా. దాసరి రత్నాకర్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్‌రావు, పీడీ ఐసీడీఎస్ కె. ఉమా, డీడీఓ వెంకటనారాయణ, సీపీఓ వెంకటరావు, ఎంపీడీవోలు లక్ష్మణరావు, వి.వి. శ్రీనివాసరావు, డీపీఎం దుర్గాప్రసాద్, సీడీపీవోలు క్రాంతికుమారి, ప్రత్యూష, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఎంఈఓలు శ్రీనివాసరావు, ముత్యాలరావు, ఆస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్ లోచల హేమ మాధురి, నీతి తారా మాస్టర్ ట్రైనర్లు నర్సింగ్ దాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాయిర్ బోర్డ్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మెప్మా పిడి టి. కనక రాజు






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20'** స్ధానిక బొమ్మూరు , మెప్మా కార్యాలయము నందు కాయిర్ బోర్డ్ వారి ఆధ్వర్యములోమంగళవారం, బుధవారం మెప్మా డి.ఆర్.డి.ఏ సభ్యులకు రెండు రోజులు అవగాహన శిక్షణ కార్యాక్ర నిర్వహించడం జరిగినది . స్వయం సహాయక సంఘాల మహిళలు చిన్న స్థాయి వ్యాపారాలను ప్రారంభించి, ప్రభావవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన “ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త ” విజన్‌లో భాగంగా కాయిర్ బోర్డ్ వారి పథకాలు వారి సేవలు సద్వినియోగము చేసుకోని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కాయిర్ బోర్డ్ ప్రధాని ఉపాధి సృష్టి కార్యక్రమము సాంప్రదాయ పరిశ్రమల పుణరుద్దరణ కోసం నిధి పథకము) కాయిర్ వికాస్ యోజన) ఆవిష్కరణ, గ్రామీణ పరిశ్రమ పారిశ్రామిక వేత్తల ప్రోత్సాహ పథకము క్రింద కొత్త యూనిట్లు ఏరాటు చేసుకోవాలని తెలిపారు,

రెండు రోజుల అవగాహన శిక్షణ అనంతరము , గురువారము సభ్యులు అందరు పసలపూడి గ్రామ ఉత్పత్తులు సందర్శనకు హాజరు కావలసినదిగా తెలిపారు, ఇవి కాక కాయిర్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం నందు అందిస్తున్న ఉచిత శిక్షణా కోర్సులు మహిళలు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని సూచనలు చేసారు.

శిక్షణ , యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునే మహిళలు కాయిర్ బోర్డ్ ప్రాంతీయ కార్యాలయము , స్వరాజ్ నగర్, ధవళేశ్వం వారిని సంప్రదించాలని సూచించారు. “ఒక కుటుంబం--ఒక వ్యాపారవేత్త” విజన్‌ను సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాయిర్ బోర్డు అధికారులు పవన్ కిరణ్, ఏ.ఆర్.ఓ , కుషన్ , ప్రోఫిసర్ ఇంచార్జ్, జిల్లా ఎంప్లాయి మెంట్ నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీమతి సి.హెచ్ శిరీష, రతన్ టాటా సి.ఇ.ఓ, షరీఫ్, ఇండస్ట్రియల్ అధికారులు మెప్మా, డి.ఆర్.డి.ఏ జిల్లా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు పాల్గోన్నారు.

## రైతులకు అందుబాటులో అన్ని వ్యవసాయ ఇన్‌పుట్స్







- వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగుపై రైతులకు అవగాహన
- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు

**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 20:** రైతులకు అవసరమైన అన్ని రకాల వ్యవసాయ ఇన్‌పుట్స్‌ను బీఆర్‌సీ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని నార్త్ కోస్టల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు సూచించారు. పోలవరం జిల్లా గంగవరం మండలం మొల్లేరు గ్రామంలో నిర్వహించిన బీఆర్‌సీ పాయింట్ పర్సన్ల రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌సీ కేంద్రాల్లో వివిధ రకాల కషాయాలు, ద్రావణాలు, దేశీ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం జిల్లా డీపీఎం రోబిన్ సుదర్శన్ మాట్లాడుతూ రైతులు సాధ్యమైనంత వరకు దేశీ విత్తనాలను వినియోగించాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ వ్యవసాయ నమూనాలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ఇన్‌పుట్స్‌ను స్థానికంగా తయారు చేసే విధానంపై దృష్టి పెట్టాలని తెలిపారు. బీఆర్‌సీ పాయింట్ పర్సన్లు కషాయాలు, ద్రావణాలు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. చింతూరు డీపీఎం మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా తక్కువ వర్షపాతంలోనూ సాగు చేసుకునే పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. పంటల ఎంపికలో స్థానిక వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొల్లేరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఏటీఎం మోడల్, సాగో మోడల్, అలాగే మామిడి తోటలోని పీఎండీఎస్ నమూనాలను అధికారులు సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంటీఎస్, డీఎంఎంటీఎస్, ఎఫ్‌ఎంటీఎస్, బీఆర్‌సీ పాయింట్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికుసమస్యలతో కూడినవినతిపత్రం అందజేత





- మాకు న్యాయంచేయండి.అంటున్ననిర్వాసితులు
- టిడిపిపార్టీమండలఅధ్యక్షులు బొర్రా నరేష్,కుమార్,
- మండలకూటమినాయకులుపోలవరంనిర్వాసితులు

**వి.ఆర్.పురం**

**పెన్.పవర్.ఆగస్టు.20:**రాష్ట్రజలవనరులశాఖ మంత్రినిమ్మలరామానాయుడు కువడ్డిగూడెంని ర్వాసితులుమండలటీడీపీఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,మండలకూటమినాయ కులు ఆధ్వర్యంలోసమస్యలతోకూ డినవినతిపత్రాన్నిఅంద జేశారు.కొత్తపల్లిఆం ్.అండ్.ఆర్.కాలనీస్థలం,ఉపాధి, తాగునీటిసమస్యలపైమంత్రిదృష్టికితీసుకెళ్లిన, నిర్వా సితులుప్రత్యామ్నాయప్రాంతంలోపునరావాస కాల నీఏర్పాటుచేయాలని, కోరారు.పోలవరంప్రాజెక్టుని ర్మాణంకారణంగా నిర్వాసితులైన వడ్డిగూడెంగ్రామ ప్రజలుతమపునరావాస,సమస్యలపరిష్కారంక ోసం గురువారంఅమరావతి లోరాష్ట్రజలవనరులశాఖ మంత్రినిమ్మల రామానాయుడును, బొర్రానరేష్,కు మార్,గ్రామస్తులుతమస మస్యలనువివరించా రు. వడ్డిగూడెం గ్రామనిర్వాసితులకోస ంకొత్తపల్లిప్రాంతంలో ఆర్అండ్ఆర్, కాలనీనిర్మాణానికిసేకరించిన,భూమి తమకుఅనుకూలంగా లేదని,గ్రామస్తు లుమంత్రిదృష్టి కితీసుకెళ్లారు. అక్కడఉపాధిఅవకాశాలు,తాగునీటి సౌకర్యం,జీవనోపాధికి అవసరమైన, వనరులుసక్రమం గాలేవని,వివరించారు .పునరావాసంపేరుతోతమను ఉపాధి,మౌ లికసదుపాయాలకు,దూరంగాఉన్నప్రాం తానికితరలిస్తేభవిష్యత్తులోతమకుటుంబాలుతీ వ్రఇ బ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందని,ఆవేదన వ్యక్తం చేశారు.తమగ్రామప్రజల జీవనపరిస్థితులనుదృష్టిలో ఉంచుకుని,తాడ్వాయి,తిరువూరు,ప్రాంతంలో ప్రత్యా మ్నాయంగాఆర్అండ్ఆర్, కాలనీఏర్పాటుచేసి,అక్కడే తగినమౌలికసదుపాయాలతోపాటుఉపాధిఅవ కాశా లనుకల్పించాలని,మంత్రి నిమ్మలరామానాయుడిని నిర్వాసితులుకోరారు. పునరావాసంకేవలంగృహాలు నిర్మించిఇవ్వడంతోపూర్తికాదని,నిర్వా సిత కుటుంబా లకుభవిష్యత్తులోజీవ నోపాధికొనసాగేలా ఉపాధిఅవ కాశాలు తాగునీరు,రహదారులుతదితర సౌకర్యాలు కల్పించాలని,స్పష్టం చేశారు.వడ్డిగూడెంని ర్వాసితులు వివరిం చిన,సమస్యలను మంత్రి నిమ్మల రామానాయు డుసానుకూలంగావిన్నారని, నిర్వాసితులను అన్నివిధా లాఆదుకుంటామని హామీఇచ్చినట్లుగ్రామస్తులుతెలి పారు. తమసమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనేఆశాభావాన్నివారు వ్యక్తంచేశారు. రంపచోడవరంఎమ్మెల్యే మిర్యాల శిరీషాదేవి,వడ్డి గూడెంనిర్వాసితులసమస్యలపైస్పందిస్తూ,క్షేత్ర స్థా యిలోపరిస్థితుల నుస్వయంగాపరిశీలించి,నిర్వాసి తులకున్యాయంజరిగేలాచర్యలుతీసుకుంటావ ని హామీఇచ్చినట్లుగ్రామ స్తులుతెలిపారు.ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు కలిసితమసమస్యలకు,మంచిపరిష్కారం చూపాలని, వడ్డిగూడెం నిర్వాసితులుతదితరులుకోరారు

## మాతృమూర్తి జ్ఞాపకార్థం కుమారులు గండిపోశమ్మ అమ్మవారికి వెండి కవచం సమర్పణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 20:**తాళ్ళపూడి మండలంలో ఎంఈఓగా సేవలందించి, రిటైర్మెంట్ తరువాత కూడా గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన స్వర్గీయ సిరిపురపు కనకమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారులు భీమునిపట్నంలో ఏఎన్ఐటీఎస్ మెడికల్ కాలేజ్ సిఈఓ డాక్టర్ సిరిపురపు చంద్రశేఖర రెడ్డి, సుజాత దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త సిరిపురపు మదన్ మోహన్ రెడ్డి, సుజన దంపతులు గండిపోశమ్మ అమ్మవారికి భారీ విరాళాన్ని అందజేశారు. 5 కిలోల వెండి అమ్మవారికి ఆలయ కమిటీకి సమర్పించారు. దీనితో అమ్మవారికి వెండి కవచం చేయించి, ఈ వెండి కవచాన్ని రాబోయే దసరా ఉత్సవాల నాటికి అమ్మవారికి అలంకరించేలా అందిస్తామని దాతలు సిరిపురపు మదన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుంకవల్లి వెంకటేశ్వరరావు, ఆలయ ఈఓ వెంకటలక్ష్మి, టీటీడీ సీనియర్ నాయకులు వట్టికూటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com